సంపుటి 7, సంచిక 01

# న్యూ ఇండియా సమాచార్

జూలై 01 - 15, 2026
ఉచిత పంపిణీ కోసం

అనుసరించండి @NISPIBIndia




## ఇది సులభతరమైన న్యాయ సేవల శకం

## కొత్త చట్టాలు - కొత్త నమ్మకం

న్యాయ వ్యవస్థ పౌరులకు స్నేహపూర్వకంగా ఉండేలా తీర్చిదిద్దడంలో రెండు సంవత్సరాల క్రితం అమలులోకి తెచ్చిన.. భారతీయ న్యాయ సంహిత, భారతీయ న్యాయ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ కీలకంగా నిలిచాయి.

ఇ-కాపీ కోసం

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ

**వారసత్వానికి గౌరవం | జయంతి: జూలై 6**

# జాతీయ ఐక్యత, సమగ్రత, సాంస్కృతిక జాతీయతకు పాటుపడిన యోధుడు

**తన జాతీయతా ఆదర్శాల ద్వారా "భారత మాత"కు కీర్తిని తెచ్చిన యోధుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ అభివృద్ధికి విశేషమైన, అసాధారణ సేవలు అందించారు. భారతదేశ ఐక్యత కోసం ఆయన అవిశ్రాంతంగా, సాహసోపేతంగా కృషి చేశారు. ఆయన దృష్టిలో దేశ ఐక్యత, సమగ్రత కన్నా అతీతమైనది, ప్రధానమైనది ఏదీ లేదు. ఉత్తరంలో కశ్మీర్ నుంచి తూర్పున బెంగాల్ వరకు భారత్‌కు చెందిన ప్రతీ అంగుళం భూమి కోసం ఆయన పోరాడారు. జమ్ము-కశ్మీర్‌లో "ఇద్దరు ప్రధాన మంత్రులు, రెండు రాజ్యాంగాలు, రెండు జాతీయ పతాకాలు" విధానం రద్దుకు ఆయన ఎంతో కృషి చేశారు. మాతృభూమి కోసం ఆయన ప్రదర్శించిన అంకిత భావం, త్యాగనిరతి దేశ ప్రజలను ఎల్లప్పుడూ ఉత్తేజితం చేస్తూనే ఉంటాయి.**

> "చిరస్మరణీయుడైన భరతమాత పుత్రుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నాను. భారతజాతి ఆత్మ గౌరవం, హుందాతనం, కీర్తిని కాపాడేందుకు ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారు. అభివృద్ధి చెందిన, స్వయం-సమృద్ధ భారత నిర్మాణానికి ఆయన ఆదర్శాలు, సిద్ధాంతాలు అమూల్యంగా నిలుస్తాయి.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



న్యూ ఇండియా
# సమాచార్
సంపుటి 7, సంచిక 01 | జూలై 1-15, 2026

సంపాదకులు
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్



13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో..




### ముఖపత్ర కథనం

200 సంవత్సరాల నాటి వలస పాలన నీలి నీడల నుంచి విముక్తి పొంది భారతదేశం తన సొంత చట్టాలతో 21వ శతాబ్దిలోకి అడుగు పెట్టింది. ఫలితంగా గత రెండేళ్ల కాలంలో అటు పౌరులు, పోలీసులే కాదు... ఇటు కోర్టుల విషయంలో న్యాయం కొత్త రూపం సంతరించుకుంది. ఈ మార్పులతో భారత ప్రజలు దేశీయ న్యాయ వ్యవస్థలో నూతన ఆరంభాన్ని వీక్షిస్తున్నారు. |14-23

### భారతదేశానికి సుదీర్ఘ కాలంగా ఎన్నికై - సేవలందిస్తున్న ప్రధాన మంత్రి

సేవాభావం, సాహసం, జాతి నిర్మాణం పట్ల చెక్కు చెదరని అంకిత భావానికి ప్రతీక

**పిఎం నరేంద్ర మోదీ**



పురోగమన బాటలో ముందడుగు... నూతన శకానికి నిర్వచనంగా సాగిన 12 సంవత్సరాల అభివృద్ధి యానం |6-10

### చరిత్రాత్మక నాయకత్వం నవ భారత్, సాధికార భారత్‌కు ప్రపంచ ప్రశంసలు

భారతదేశానికి సుదీర్ఘ కాలంగా ఎన్నికై సేవలందిస్తున్న ప్రధానిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ అద్భుత సందర్భంలో ప్రపంచ దేశాల నుంచి అభినందన సందేశాలు |11-12

**సంక్షిప్త సమాచారం** |4-5

**మౌలిక వసతులకు ఉత్తేజం, అహ్మదాబాద్ మెట్రోకు ఆమోదం**
కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు |13

**నైపుణ్య భారత్ దిశగా భారీ ముందడుగు**
నైపుణ్యాభివృద్ధి ద్వారా కోట్లాది మంది పౌరులకు సాధికారత |26-27

**టెక్నాలజీ చోదకంగా పరివర్తనలో నూతన శకం**
ప్రతిష్టాత్మక కార్యక్రమం: 11 సంవత్సరాల డిజిటల్ ఇండియా కార్యక్రమం |28-30

**నవభారతంలో కార్మిక శక్తికి సాధికారత**
పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ద్వారా 56 లక్షల మంది నమోదు |31

**ఆధునిక కనెక్టివిటీ, అభివృద్ధిలో నూతన అధ్యాయం**
సూరత్-డమన్‌లలో రూ. 23,000 కోట్ల విలువ గల ప్రాజెక్టులకు శంకుస్థాపనలతోపాటు మరికొన్ని ప్రాజెక్టులు ప్రారంభం |32-34

**శౌర్యానికి సత్కారం...**
రక్షణ అవార్డుల కార్యక్రమంలో సాహసులైన 51 మందికి రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము సత్కారం |35

**ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా భారత్ అభివృద్ధి గాథ**
గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి పిఎం నరేంద్ర మోదీ అధ్యక్షత |36-37

**వ్యక్తిత్వం: గుల్జారీ లాల్ నందా**
వ్యక్తిత్వం: గుల్జారీ లాల్ నందా |38

### "వికసిత్ భారత్" - 2026 జూలై 1 నుంచి "జీ-రామ్-జీ" అమలు2026



నేడు గ్రామీణ భారతానికి
**125 రోజుల ఉపాధి హామీ**

నైపుణ్యంతో నిమిత్తం లేని శారీరక శ్రమకు సంసిద్ధత తెలిపే వయోజన సభ్యులున్న ప్రతీ గ్రామీణ కుటుంబానికీ.. ప్రతి ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతనంతో కూడిన ఉపాధి హామీ |24-25

**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELENG/2020/78811

# సంపాదకీయం...

## కొత్త చట్టాలు, కొత్త దిశ

### న్యాయ వ్యవస్థను పటిష్టం చేసే నూతన శకం

**నమస్కారం!**

నేడు జాతి "వికసిత్ భారత్" సంకల్పం నెరవేర్చుకునేందుకు అంకితమైంది. ఈ విజన్ సాధన కోసం మనందరం "పంచ ప్రాణ్" ప్రతిజ్ఞలు స్వీకరించాం. బానిసత్వ మనస్తత్వం నుంచి దేశానికి విముక్తి కల్పించడం; భారతీయ విలువలు, గుర్తింపు పునాదిగా స్వయం-సమృద్ధ జాతిగా దేశాన్ని అభివృద్ధి చేయడం ఈ ప్రతిజ్ఞల్లో ఒకటి. ఈ ప్రతిజ్ఞను సాకారం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం 2024 జూలై 1వ తేదీన మూడు కొత్త చట్టాలను అమలులోకి తెచ్చింది. వలస పాలకుల కాలం నాటి చట్టాలను రద్దు చేసి భారత న్యాయ సూత్రాల ఆధారంగా న్యాయం అందించడం వాటి ధ్యేయం. ఇండియన్ పీనల్ కోడ్ (1860), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (1898), ఇండియన్ ఎవిడెన్స్ చట్టం (1872) స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ అమలులోకి వచ్చాయి. న్యాయ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చడం, సమకాలీన సమాజం అవసరాలకు దీటుగా అనుసంధానం చేయడంతో పాటు వ్యక్తిగత స్వేచ్ఛ, భద్రత, మానవ హక్కులకు ఈ చట్టాలు ప్రాధాన్యత కల్పించాయి. సైబర్ నేరాలు, వ్యవస్థాత్మక నేరాలు వంటి ఆధునిక నేరాలను కూడా ఈ చట్టాలు సమర్థవంతంగా ఎదుర్కొని బాధితులకు న్యాయం అందించగలుగుతాయి. గత రెండు సంవత్సరాలుగా ఈ మూడు చట్టాలు న్యాయాన్ని అందించడంలో నూతన శకాన్ని ఆవిష్కరించాయి. నేడు భారత న్యాయ వ్యవస్థ యావత్తు భారతీయతా స్ఫూర్తితోనే పని చేస్తోంది. గత రెండు సంవత్సరాలుగా సాగిన ఈ ప్రయాణాన్ని ఈ సంచికలో కవర్ స్టోరీగా అందిస్తున్నాం.

వ్యక్తిత్వ విభాగంలో అత్యంత క్లిష్ట సమయంలో జాతి పగ్గాలు చేపట్టిన గుల్జారీ లాల్ నందా గురించి చదవండి. డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన వంటి ప్రధాన పథకాల వివరాలు ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు. ఇవి కాకుండా కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు, నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం, గత 15 రోజుల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు ఈ సంచికలో భాగంగా ఉన్నాయి.

జూలై 6వ తేదీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయనకు ప్రత్యేక నివాళి కవర్ పేజీ లోపలి భాగంలోను, జయప్రకాష్ నారాయణ్ పక్షుల సంరక్షణ కేంద్రాన్ని 100వ రామ్‌సర్ స్థలంగా ప్రకటించిన కథనం వెనుక కవర్ పేజీ పైన ప్రచురించాం.

**మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.**

(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**
*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### విద్యార్థులకు ప్రయోజనకరమైన పత్రిక

నేను గతంలో ఈ పత్రికను క్రమం తప్పకుండా చదవకపోయినా మా టీచర్ ఆదేశాల మేరకు "న్యూ ఇండియా సమాచార్" మే నెల సంచిక చదివాను. విద్యార్థులకు ఈ పత్రిక ఎంత ప్రయోజనకరమో తెలిసి ఆశ్చర్యపోయాను. యుపిఎస్‌సి సంబంధిత అంశాలన్నింటిపై ఈ పత్రిక విశ్వసనీయ, వాస్తవిక సమాచారం అందిస్తుంది. 'స్వయం-సహాయక బృందాలకు' సంబంధించిన కీలకమైన అంశంపై యుపిఎస్‌సి కోణంలో చక్కని సమాచారం అందించినందుకు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో దీని ద్వారా నేనెంతో ప్రయోజనం పొందాను. కరెంట్ ఎఫైర్స్ కు ఈ పత్రిక అందిస్తున్న ప్రాధాన్యం అద్భుతం. పోటీ పరీక్షలకు ఎంతో కీలకం. ఈ సంచిక చదివిన అనంతరం దీన్ని క్రమం తప్పకుండా చదవాలని నేను నిర్ణయించుకున్నాను. ఈ ప్రయోజనకరమైన పత్రిక చదవాలని, దాని నుంచి ప్రయోజనం పొందాలని నేను ఇతరులను కూడా ప్రోత్సహిస్తాను.

**వైభవ్ సోనీ**
Vaibhavsoni074@gmail.com

### జాతి పురోగతి, ప్రభుత్వ కార్యక్రమాలపై లోతైన సమాచారం అందిస్తున్న పత్రిక

"న్యూ ఇండియా సమాచార్" పత్రిక డిజిటల్ ఎడిషన్ ఇటీవల చదివాను. దేశ పురోగతి, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన తాజా సమాచారం ఈ పత్రిక అందిస్తుంది. ఈ పత్రికను నేనెంతో ప్రశంసిస్తున్నాను.

sachingour231@gmail.com

### జాతీయ వారసత్వం — మన గర్వకారణం

"న్యూ ఇండియా సమాచార్" తాజా సంచికలో 2027 జనగణనకు సంబంధించిన ముఖపత్ర కథనాన్ని చదివాను. ఇంత చక్కని కథనాన్ని అందించినందుకు మీకు ధన్యవాదాలు. ఎంతో చక్కగా రూపొందించిన ఆ కథనం జనగణనకు సంబంధించిన సమగ్ర సమాచారం సవివరంగా అందించడమే కాదు...అన్ని అనుమానాలు దూరం చేసింది. కుముదిని లఖియా గురించిన కథనం కూడా నాకెంతో ఆనందం కలిగించింది. ఇలాంటి ప్రముఖుల గురించి తెలియచేసినందుకు మీ బృందాన్ని నేను అభినందిస్తున్నాను. అలాంటి వారి గురించి నా పిల్లలకు తెలియచేయడంతో పాటు జాతి వారసత్వం పట్ల కూడా గర్వపడుతున్నాను.

**షిప్రా అబ్రహాం**
shipra.abraham@gmail.com

### ఈ పత్రిక చదివేందుకు ఉత్సాహంగా ఉన్నాను

నేను "న్యూ ఇండియా సమాచార్" పత్రిక కన్నడ ప్రతిని ఇంటి దగ్గర నిత్యం చదువుతూ ఉంటాను. చక్కని సమాచారం అందిస్తున్న పత్రిక ఇది. దీన్ని చదివేందుకు నేను ఎప్పుడూ ఉత్సాహంగా ఎదురు చూస్తూ ఉంటాను. సంక్లిష్టమైన అంశాలు తేలిగ్గా అర్థం చేసుకునేందుకు ఈ పత్రిక సహాయకారిగా ఉంది. ఈ పత్రిక అద్భుతమైనది. ఎప్పటికప్పుడు తాజా సమాచారం తెలుసుకునేందుకు నాకు ఉపయోగపడుతోంది.

**కస్తూరి**
rakeshla143@gmail.com

ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సీజీఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003
E-Mail: response-nis@pib.gov.in

# సంక్షిప్త సమాచారం

## జోజిలా సొరంగ మార్గం

### ఇంజనీరింగ్ విజయంలో ఒక కీలక ఘట్టం

భారతదేశం నిరంతరం తన ఇంజనీరింగ్ శక్తిని ప్రదర్శిస్తోంది. భారతదేశంలో సొరంగాల నిర్మాణం అంటే కేవలం మౌలిక వసతుల అభివృద్ధికే పరిమితం కాదు... కనెక్టివిటీకి ఒకప్పుడు పెద్ద అవరోధంగా ఉన్న కొండచరియలను తొలుచుకుంటూ, భౌగోళిక సవాళ్లను అధిగమిస్తూ సాగే ప్రక్రియ. అటల్ సొరంగం, చీనాబ్ వంతెన, కొత్త పంబన్ వంతెన, బైరాబి-సైరంగ్ రైల్వే లైన్ వంటి సంక్లిష్ట నిర్మాణాలు పూర్తి చేసిన అనంతరం దేశానికి చెందిన ఇంజనీర్లు ఆసియాలోనే అతి పొడవైన జోజిలా సొరంగ మార్గం విషయంలో తాజాగా జూన్ 9వ తేదీన మరో చారిత్రక విజయం నమోదు చేశారు. ఈ విజయం నిర్మాణ రంగంలో భారతదేశ పురోగతికే కాకుండా సాంకేతిక నైపుణ్యం, ఇంజనీరింగ్ సామర్థ్యం, చెక్కు చెదరని సంకల్పాలకు సంకేతం. జమ్ము-కశ్మీర్, లద్దాఖ్ ల మధ్య అన్ని వాతావరణ పరిస్థితులకు తట్టుకోగల కనెక్టివిటీని కల్పించడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుంది. వ్యూహాత్మక మౌలిక వసతులకు ఉత్తేజం కల్పించడం వల్ల ప్రాంతీయాభివృద్ధి, పర్యాటకం, వాణిజ్యం ఊపందుకుంటాయి. జాతీయ భద్రత ఉత్తేజితమవుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడంతో సోన్ మార్గ్, మీనామార్గ్ మధ్య ప్రయాణ కాలం సుమారు రెండు గంటల నుంచి 30 నిమిషాలకు తగ్గుతుంది. జాతీయ రహదారి-1పై బల్టాల్, మీనామార్గ్ మధ్యన నిర్మిస్తున్న జోజిలా సొరంగ మార్గం పొడవు సుమారు 14 కిలోమీటర్లు. దీన్ని రూ. 6,800 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నారు. 2,900 మీటర్ల నుంచి 3,310 మీటర్ల ఎత్తులో ఈ సొరంగ మార్గం నిర్మిస్తున్నారు.




## చారిత్రక గరిష్ఠ స్థాయిలో రూ.74,000 కోట్లకు భారత సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు

ప్రపంచ మార్కెట్లు తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో సైతం 2025-26 ఆర్థిక సంవత్సరంలో సముద్ర ఉత్పత్తుల్లో భారతదేశం రికార్డు నెలకొల్పింది. రూ.73,890.46 కోట్ల విలువ గల 19.72 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగలిగింది. పరిమాణంలోను, విలువపరంగాను ఇది ఒక కొత్త రికార్డు. భారత సముద్ర ఉత్పత్తులకు ప్రధాన గమ్యాలుగా అమెరికా, చైనా అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో ఘనీభవించిన రొయ్యలు (ఫ్రోజెన్ రొయ్యలు) అగ్రస్థానంలో ఉన్నాయి. వీటి ఎగుమతి విలువ రూ.49,000 కోట్లు. మొత్తం ఎగుమతుల్లో రొయ్యల వాటా 40 శాతం కన్నా పైనే ఉంది.



## 3 కోట్ల "లఖ్‌పతి దీదీ"ల లక్ష్య సాధన

మన దేశం 3 కోట్ల "లఖ్‌పతి దీదీ"ల (ఏటా కనీసం రూ. ఒక లక్ష ఆదాయం ఆర్జిస్తున్న మహిళలు) లక్ష్యాన్ని సాధించింది. త్వరలో మరో 3 కోట్ల మంది "లఖ్‌పతి దీదీ"ల లక్ష్యాన్ని ఉద్యమ స్ఫూర్తితో సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. "లఖ్‌పతి దీదీ" కార్యక్రమం గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతలో ఒక ప్రధాన ప్రచారోద్యమంగా రూపు సంతరించుకుంది. ఇందులో భాగంగా మరో 3 కోట్ల మంది మహిళల ఆదాయాలు నిరంతరం పెంచడానికి వీలుగా సుస్థిర, వైవిధ్యభరితమైన జీవనోపాధి కార్యకలాపాలతో వారిని అనుసంధానం చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా "లఖ్‌పతి దీదీ"లుగా మారేందుకు అవకాశం గల 4.11 కోట్ల మంది మహిళలను గుర్తించారు. తదుపరి దశలో నిర్దేశిత లక్ష్యం సాధించేందుకు వీరు బలమైన పునాదిగా నిలుస్తారు.



## ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్: దశాబ్ది సంరక్షణ

దేశవ్యాప్తంగా శిశువుల సురక్షిత జననాలకు భరోసా కల్పిస్తున్న ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా జూన్ 9వ తేదీన "10 సంవత్సరాల పిఎంఎస్ఎంఏ-దశాబ్ది సంరక్షణ" పేరిట జాతీయ స్థాయి వేడుకలను ప్రారంభించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం రూ. 75 విలువ గల స్మారక నాణెం, రూ.5 విలువ గల తపాలా స్టాంప్ విడుదల చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 జూన్ 9వ తేదీన ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా ప్రతీ నెలా 9వ తేదీన స్పెషలిస్ట్ వైద్యులు గర్భిణీ మహిళలకు ఉచితంగా ప్రసవ పూర్వ పరీక్షలు, ఆరోగ్య సేవలు అందిస్తారు. ఈ ప్రచారోద్యమం ద్వారా గత దశాబ్ది కాలంలో 7.5 కోట్ల మంది గర్భిణీ మహిళలు ఉచిత ఆరోగ్య సేవల ప్రయోజనం పొందారు. ఆరోగ్యవంతమైన, సురక్షిత భారతదేశ నిర్మాణానికి ఇది బలమైన పునాదిగా నిలిచింది.






## 2027 పద్మ అవార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

### నామినేషన్ల తుది గడువు 2026 జూలై 31

2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న పద్మ అవార్డులకు నామినేషన్ల దాఖలుకు తుది గడువు 2026 జూలై 31. జాతీయ అవార్డుల పోర్టల్ (https://awards.gov.in) ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే నామినేషన్లు, సిఫారసులు అనుమతిస్తారు. పద్మ అవార్డుల్లో భాగం అయిన పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ దేశానికి చెందిన అత్యుత్తమ పౌర పురస్కారాలు. 1954 సంవత్సరంలో నెలకొల్పిన ఈ పద్మ అవార్డులను ప్రతీ ఏడాది రిపబ్లిక్ దినోత్సవం నాడు ప్రకటిస్తారు. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సమాజ సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, పాలనా వ్యవహారాలు, సివిల్ సర్వీస్, వాణిజ్య-పారిశ్రామిక రంగాల్లో అందించిన విశిష్ట సేవలు లేదా నమోదు చేసిన ఘన విజయాలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందచేస్తారు. ఈ పద్మ అవార్డులను "ప్రజా పద్మాలు"గా మార్చాలని ప్రభుత్వం కట్టుబాటుతో ఉంది. ఇందుకు అర్హులైన వారు తమను తాము స్వయంగా నామినేట్ చేసుకోవడంతో పాటు విశిష్ట సేవలందించిన వారుగా తమ దృష్టిలో ఉన్న ఇతరులను నామినేట్ చేయాలని లేదా సిఫారసు చేయాలని పౌరులను ప్రభుత్వం కోరుతోంది.

## 'భవ్య' పోర్టల్ ఆవిష్కారం

### జాతీయ స్థాయిలో 100 పారిశ్రామిక పార్కుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం

భారతీయ ఔద్యోగిక్ వికాస్ యోజన (బిహెచ్ఏవివైఏ - భవ్య) కార్యక్రమం అమలులో ప్రభుత్వం ఒక విశేషమైన అడుగు వేసింది. 'భవ్య' పోర్టల్ ను ఆవిష్కరించింది. ఈ పథకంలో భాగంగా తమకు గల పారిశ్రామిక సామర్థ్యాలు, భూమి లభ్యత, పెట్టుబడిదారుల ప్రయోజనాలు, ప్రాంతీయ సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని సవివరమైన ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పించేలా రాష్ట్రాలను ప్రోత్సహిస్తారు. దేశవ్యాప్తంగా 100 పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబడులు పెంచడం, భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడం ఈ పథకం లక్ష్యం. ఆయా ప్రాంతాల స్వభావాన్ని బట్టి విభిన్న పరిమాణాల్లో ఈ పార్కులను అభివృద్ధి చేస్తారు. కొండ ప్రాంతాలు, చిన్న స్థాయి కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల్లో అయితే 25 ఎకరాల విస్తీర్ణంలోనూ; మధ్య శ్రేణి రాష్ట్రాలు, ప్రాంతాల్లో అయితే 100-500 ఎకరాల విస్తీర్ణంలోనూ; నగరాలు, పట్టణాలకు చేరువలో అయితే 1,000 ఎకరాల విస్తీర్ణంలోనూ పారిశ్రామిక పార్కుల ఏర్పాటును ప్రోత్సహిస్తారు.





ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

# సేవాభావం, సాహసం, జాతి నిర్మాణం పట్ల చెక్కు చెదరని అంకిత భావానికి ప్రతీక



**2026 జూన్ 10. భారత పార్లమెంట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించిన రోజు. "దేశమే ప్రథమం" స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాగిస్తున్న అవిశ్రాంత యానంలో ఆ రోజు ఒక చరిత్ర లిఖించింది. దేశ చరిత్రలోనే ప్రధాన ఘట్టంగా పేర్కొనే ఆ రోజు నాటికి ఆయన అధికార పగ్గాలు చేపట్టి 4,399 రోజులు పూర్తయింది. తద్వారా దేశానికి సుదీర్ఘకాలంగా ఎన్నికై - సేవలందిస్తున్న ప్రధానిగా ఆయన విశిష్టమైన ఘనత సాధించారు. గతంలో ఈ ఘనత భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరున ఉండేది. 1952 మే 13వ తేదీ నుంచి 1964 మే 27వ తేదీ వరకు ఆయన మొత్తం 4,398 రోజులు ప్రధానమంత్రిగా సేవలందించారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ రికార్డు కేవలం రోజుల లెక్క కాదు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు... ఒక్కరేమిటి సమాజంలోని అన్ని వర్గాల వారు తమ ప్రధానమంత్రిపై ఉంచిన లోతైన విశ్వాసం, చెక్కు చెదరని నమ్మకానికి ఒక చిహ్నం.**

**ప్రగతి బాటలో నిరంతరం పురోగమిస్తూ సాగిన ఈ 12 సంవత్సరాల ప్రయాణాన్ని ఒక యుగంగా అభివర్ణించవచ్చు. ఈ ఘనత సాధించినందుకు ప్రధానమంత్రి మోదీని కొనియాడుతూ కేంద్ర మంత్రిమండలి ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది. ఆయన సమర్థ నాయకత్వంలో భారతదేశం స్వయం-సమృద్ధ, సురక్షిత, సుసంపన్న, మహోజ్వల దేశంగా ఎల్లప్పుడూ నూతన శిఖరాలు అధిరోహిస్తూనే ఉంటుందని, 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా రూపాంతరం చెందే దిశగా తన బాటను మరింత పటిష్ఠం చేసుకుంటుందన్న విశ్వాసం ప్రకటించింది.**

## కేంద్ర మంత్రిమండలి తీర్మానం

భారత ప్రజాస్వామ్య యానంలో ఒక చారిత్రకమైన, స్ఫూర్తిదాయకమైన విశిష్టత నమోదైన రోజు 2026 జూన్ 10. ఆ రోజు నరేంద్ర మోదీజీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా సుదీర్ఘ కాలం పాటు దేశానికి నిరంతరాయంగా సేవలందించిన ఘనత సాధించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా 4,399 రోజులు నిరంతరాయంగా పని చేసిన రికార్డు నమోదు చేశారు. స్వతంత్ర భారత చరిత్రలో ఈ ఘనత నమోదు కావడం ఇదే తొలిసారి. గతంలో 1952 నుంచి 1964 వరకు 4,398 రోజుల పాటు ప్రధానమంత్రిగా నిరంతరాయంగా సేవలందించిన రికార్డు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరున ఉండేది.

భారత ప్రజాస్వామిక చైతన్యం, ప్రజా విశ్వాసం, ప్రజా భాగస్వామ్యంలో బలానికి ఇది నిదర్శనం. ప్రజా ప్రతినిధి ఒకరు "దేశమే ప్రథమం" సంకల్పంతో జీవిస్తూ... సత్యం, సమగ్రత, నిరంతర శ్రమ, నిజాయతీ, రుజువర్తనం మార్గదర్శక సూత్రాలుగా చెక్కు చెదరని అంకితభావంతో సేవలు అందించినట్లయితే ప్రజలు ఆయనకు అసాధారణంగా మద్దతు, ఆశీస్సులందిస్తారు. నేటి ఈ చారిత్రక ఘట్టం ఆ తరహాలో ప్రజలు అందించిన ఆశీస్సులకు ప్రతిరూపం.

ఈ సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర కేబినెట్ హృదయపూర్వకంగా అభినందనలు, శుభాకాంక్షలు అందించింది. 2026 జూన్ 10వ తేదీన నమోదైన ఈ ఘనతకు సమాంతరంగా మరిన్ని అద్భుత విజయాలు కూడా నమోదయ్యాయి. మోదీ నాయకత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం 12 సంవత్సరాల అధికార కాలం పూర్తి చేసుకోవడం ఒకటైతే 25 సంవత్సరాల నుంచి నిరంతరాయంగా సేవలందిస్తున్న ఒక ప్రభుత్వాధినేతగా గౌరవ ప్రధానమంత్రి మరో చారిత్రక రికార్డును కూడా అధిగమించనుండటం మరోటి.

ఆరు దశాబ్దాల అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్‌డిఏ కూటమికి ప్రజలు తిరుగులేని మద్దతు ప్రకటించి, వరుసగా మూడోసారి అధికార పగ్గాలు అందించారు. సునిశితత్వం, సంయమనం, లక్ష్యం, నిర్ణయాత్మక సామర్థ్యం గల సమర్థుని చేతుల్లో నాయకత్వం ఉండటం మనందరం గర్వించదగ్గ అంశం.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితం సేవాభావం, సాహసం, జాతి నిర్మాణం పట్ల నిరంతర కట్టుబాట్లకు ప్రతీక. ఒక వ్యవస్థాత్మక కార్యకర్తగా, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఆయనకు గల అపార అనుభవంతో ఆయన క్షేత్ర స్థాయి వాస్తవాలను తేలిగ్గా అవగాహన చేసుకోగలుగుతారు. ఫలితంగా ఆయన విధానాలు మరింత సునిశితంగా, ఆచరణీయంగా, సత్ఫలితాలు సాధించేవిగా ఉంటాయి. 2014 సంవత్సరంలో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన పార్లమెంట్ సెంట్రల్ హాలులో తనను తాను "ప్రధాన సేవకుడు"గా ప్రకటించుకున్నారు. దేశ రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథంగా ప్రకటించిన ఆయన తన ప్రభుత్వం పేదలకు అంకితమని



## గత 12 ఏళ్లుగా దేశంలో మహిళా చోదక అభివృద్ధిలో నూతన శకం ఆవిష్కారం

నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలను విధానాల్లో స్థిరంగా అగ్రస్థానంలో నిలిపింది. మరుగుదొడ్డి సౌకర్యం కావచ్చు, పొగ రహిత వంటగదులు, గర్భిణీలకు ఆర్థిక సహాయం, ముద్రా యోజన, ఇంట్లోని మహిళల పేరుతోనే పిఎం ఆవాస్ పథకం, లఖ్‌పతి దీదీ అభియాన్... ఇలాంటి పథకాలన్నింటి సహాయంతో మహిళ ఈ భూమిపై జన్మించిన నాటి నుంచి తుది శ్వాస వదిలే వరకు జీవితంలో ప్రతీ దశలోనూ ఆమెకు రక్షణ కవచంగా నిలిచే సమగ్ర మద్దతు వ్యవస్థను ప్రభుత్వం అభివృద్ధి చేసింది. లోక్ సభలోను, రాష్ట్రాల శాసనసభల్లోను మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా దేశంలో విధాన నిర్ణయాల్లో వారి భాగస్వామ్యం మరింతగా పెంచే ప్రయత్నం జరిగింది.

ఉద్ఘాటించారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా విశ్వాస్' మంత్రంగా ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో ఆ సంకల్పాలను నెరవేర్చడం కోసమే కృషి చేసింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమానికే పాలనలో అగ్రప్రాధాన్యం కల్పించింది. కాంక్రీట్ ఇళ్లు, విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛమైన మంచినీరు, మరుగుదొడ్డి వంటి వసతులు చరిత్రలో తొలిసారిగా కోట్లాది మంది పేదలకు భారీ స్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. అలాగే చరిత్రలో తొలిసారిగా కోట్లాది మంది పేదల పేరిట బ్యాంకు ఖాతాలు తెరిచారు. ఫలితంగా మధ్య దళారీల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సహాయాన్ని వారు నేరుగా అందుకోగలుగుతున్నారు. అంతే కాదు, చరిత్రలో తొలిసారిగా 80 కోట్ల మందికి ప్రజలు ఉచితంగా రేషన్ అందుకుంటున్నారు. చరిత్రలో తొలి సారిగా 60 కోట్ల మందికి పైగా ప్రజలు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సల భరోసా పొందారు. ఈ చర్యలు ప్రజల్లో ఆత్మ-విశ్వాసాన్ని ఇనుమడింపచేశాయి. తాము ఆత్మ గౌరవంతో జీవించగలమన్న విశ్వాసం వారిలో పాదుగొల్పాయి. ఈ చర్యలన్నింటి ఫలితంగా 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి వెలుపలికి రాగలిగారు.

యువశక్తి భారతదేశానికి పెద్ద ఆస్తి అని ప్రధానమంత్రి గుర్తించారు. ఆయన మార్గదర్శకత్వంలో నైపుణ్యాభివృద్ధి, స్టార్ట్-అప్ ఇండియా, ఇన్నోవేషన్, డిజిటల్ ఎకానమీ, క్రీడా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఫిట్‌నెస్‌లకు ఎనలేని ఉత్తేజం లభించింది. గత 12 సంవత్సరాల కాలంలో భారత్ ప్రపంచంలోని మూడో పెద్ద స్టార్ట్-అప్ వ్యవస్థగా మారింది. ఇప్పుడు ప్రపంచంలో అతి పెద్ద క్రీడా శక్తిగా అవతరించేందుకు సిద్ధంగా ఉంది. చంద్రయాన్ కార్యక్రమంలో భాగంగా చంద్రమండల దక్షిణ ధ్రువంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా తన శాస్త్రీయ సామర్థ్యాలు ఏమిటో ప్రపంచానికి చాటి చెప్పింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా మన రైతన్నలు "వికసిత్ భారత్"కు (అభివృద్ధి చెందిన భారతం) కీలకమైన మూలస్తంభాల్లో ఒకటిగా మారారు. గత 12 సంవత్సరాల కాలంలో రైతులకు కొత్త రకం విత్తనాల సరఫరా సహా అనేక కీలక చర్యలు తీసుకున్నారు. అసంపూర్ణంగా ఉండిపోయిన అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేశారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి అందించడంతో పాటు ఎంఎస్‌పిని పెంచారు. ప్రభుత్వం ఆహార ధాన్యాల సేకరణను పెంచింది. ప్రధానంగా చిన్నకారు రైతులు, పశువుల కాపరులు, మత్స్యకారులకు మద్దతుగా అసాధారణ రీతిలో చర్యలు చేపట్టారు.

పశువుల కాపరులు, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు

అందించాలన్న గౌరవ ప్రధానమంత్రి నిర్ణయం ద్వారా లక్షలాది మంది ప్రజలు లబ్ధి పొందారు. భారతీయ వ్యవసాయ ఎగుమతులు 2014వ సంవత్సరంలో ఉన్న రూ.2 లక్షల 60 వేల కోట్ల స్థాయి నుంచి రూ.4 లక్షల 40 వేల కోట్లకు పెరిగాయి. ప్రస్తుతం భారత వ్యవసాయ ఎగుమతులు రూ.5 లక్షల కోట్ల స్థాయిని కూడా దాటాయి. రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా గౌరవ ప్రధానమంత్రి చేపట్టిన చర్యల ఫలితమే ఇది.

"దేశమే ప్రథమం" అనే స్ఫూర్తితో కీలక నిర్ణయాలు తీసుకోవడానికి ప్రధానమంత్రి ఎన్నడూ వెనుకాడలేదు. ఈ కారణంగానే దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉండిపోయిన నిర్ణయాలు, సంస్కరణలు నేడు వాస్తవ రూపం దాల్చాయి. జమ్ము-కశ్మీర్ లో 370వ అధికరణం రద్దు, జిఎస్‌టి అమలు, ఒఆర్‌ఓపి (ఒక ర్యాంక్, ఒక పెన్షన్) విధానానికి శ్రీకారం, సిడిఎస్ పోస్ట్ ఏర్పాటు, పేదలకు 10% రిజర్వేషన్ల కల్పన, శత్రువుల ఆస్తుల స్వాధీనం చట్టం, సిఏఏ చట్టం రూపకల్పన, ట్రిపుల్ తలాఖ్ వ్యతిరేక చట్టం అమలు, వక్ఫ్ చట్టం సవరణ, అణు రంగ సంస్కరణల చట్టం ఆమోదం, భారతీయ న్యాయ సంహిత అమలు, కార్మిక చట్టాలన్నింటినీ నాలుగు కోడ్ లుగా వర్గీకరించడం వంటి కీలక నిర్ణయాలన్నీ గౌరవ ప్రధానికి నిర్ణయాత్మకంగా వ్యవహరించే నాయకుడు అనే కీర్తిని ఆర్జించి పెట్టాయి.

జాతీయ భద్రతకు ప్రధానమంత్రి కొత్త కోణం ఆవిష్కరించి దాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న పటిష్ఠమైన చర్యలు ఆయన నాయకత్వానికి పరిపూర్ణతను తెచ్చి పెట్టాయి. దేశ చరిత్రలో తొలిసారిగా సరిహద్దు ఆవలి ఉగ్రవాద శిబిరాలపై సర్జికల్ దాడులు నిర్వహించారు. చరిత్రలో తొలిసారిగా సరిహద్దు ఆవలి ప్రాంతాలపై వైమానిక దాడులు నిర్వహించారు. గతంలో ఊహకైనా అందని రీతిలో దేశ చరిత్రలో తొలిసారిగా పాకిస్తాన్ లోని లక్ష్యాలపై "ఆపరేషన్ సిందూర్" పేరిట దాడులు జరిపారు. గౌరవ ప్రధానమంత్రి ఆదేశాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో దశాబ్దాల క్రితం పాకిస్తాన్ తో కుదుర్చుకున్న సింధు నదీ జలాల ఒప్పందాన్ని సుప్తావస్థలో (సస్పెన్షన్) పెట్టింది. నేడు భారతదేశానికి చెందిన జలాలు భారతీయ రైతులకే అందుతున్నాయి.

గౌరవ ప్రధానమంత్రి నాయకత్వంలో భారతదేశం సంపూర్ణ నక్సల్ రహిత దేశంగా మారుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో అనేక శాశ్వత శాంతి ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఫలితంగా కనివిని ఎరుగని రీతిలో ఈశాన్యంలో శాంతి నెలకొంది. బంగ్లాదేశ్ తో దశాబ్దాల తరబడి నలుగుతున్న సరిహద్దు ఒప్పందం సైతం పరిష్కారం అయింది.

స్వయం-సమృద్ధత సాధించనిదే భారతదేశం అభివృద్ధి చెందిన దేశం కాలేదని ప్రధానమంత్రి ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ స్ఫూర్తితోనే 'మేక్ ఇన్ ఇండియా', ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమాలకు ఉత్తేజం కల్పించారు. నేడు భారతదేశం తయారీ రంగంలోనే కాకుండా రక్షణ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్ వంటి విభిన్న రంగాల ఎగుమతుల్లో కొత్త రికార్డులు నెలకొల్పుతోంది. అంతే కాదు సెమీ కండక్టర్లు, హరిత ఇంధనం, అంతరిక్ష టెక్నాలజీ, కృత్రిమ మేధ వంటి రంగాల్లో విశేషమైన



**ప్రధానమంత్రి నాయకత్వంలో భారతదేశం ప్రపంచానికి వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి రంగాల్లో ఒక బాధ్యతాయుతమైన, స్ఫూర్తిదాయకమైన నమూనా అందించింది. అంతర్జాతీయ సోలార్ అలయెన్స్, వైపరీత్యాలను తట్టుకోగల మౌలిక వసతుల కల్పన కూటమి, ప్రపంచ బయో ఇంధన అలయెన్స్ వంటి పలు వేదికల ఏర్పాటుకు చొరవ ప్రదర్శించింది. మిషన్ లైఫ్, "ఏక్ పేడ్ మా కే నామ్" (తల్లి పేరిట ఒక మొక్క నాటడం) వంటి ప్రజా ఉద్యమాలను చేపట్టడం ద్వారా ప్రపంచ వేదికలపై భారతదేశ భాగస్వామ్యం పెరిగేందుకు ప్రధానమంత్రి దోహదపడ్డారు. 'వర్షపు నీటిని ఒడిసిపడదాం', అమృత్ సరోవర్ వంటి ప్రచారోద్యమాలు జల సంరక్షణకు సహాయపడడంతో పాటు యువత తమ బాధ్యతలు గుర్తెరిగేందుకు సహాయపడ్డాయి.**

కృషి చేస్తోంది.

ప్రపంచ యవనికపై భారతదేశ పాత్ర ప్రధానమంత్రి నాయకత్వంలో ఎంతో బలపడింది. ప్రపంచ వేదికలపై భారతదేశ వాణికి కొత్త ప్రతిష్ఠ ఏర్పడింది. జి-20కి భారతదేశం విజయవంతంగా అధ్యక్షత వహించడం, ప్రపంచ దక్షిణాది దేశాల ఆకాంక్షలపై గళం విప్పడం, ప్రపంచ స్థాయిలో చేపట్టే అనేక కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించడం వంటి చర్యలు భారతదేశ అంతర్జాతీయ ప్రతిష్ఠను నూతన శిఖరాలకు చేర్చాయి. ప్రధానమంత్రి ప్రయత్నాల ఫలితంగానే ప్రపంచంలోని 170కి పైగా దేశాలు ఒకే వేదిక పైకి రావడంతో ఐక్యరాజ్య సమితి జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది.

దేశ చరిత్రలో తొలిసారిగా అభివృద్ధి, వారసత్వం రెండింటినీ కలిపి ఏకకాలంలో ముందుకు నడిపించారు. భారత సాంస్కృతిక చైతన్యంలో



ఇది ఒక పునరుజ్జీవానికి దారి తీసింది. బానిస మనస్తత్వం నుంచి బయటపడాలని, జాతి గౌరవాన్ని పునరుద్ధరించడంతో పాటు భారత నాగరికత అందించిన వారసత్వం పట్ల గర్వపడాలని ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపు ఇచ్చారు. నేడు దాని ఫలాలు కూడా దేశం చూడగలుగుతోంది. నూతన పార్లమెంటు భవనం, సేవా తీర్థ్, కర్తవ్య పథ్, కర్తవ్య భవన్ వంటి ఎన్నో నిర్మాణాలు నవ భారత నూతన విశ్వాసానికి ప్రతీకలుగా నిలిచాయి.

ప్రజా భాగస్వామ్యాన్ని పరివర్తనకు మాధ్యమంగా ప్రధానమంత్రి మార్చారు. స్వచ్ఛ భారత్ అభియాన్, బేటీ బచావో బేటీ పఢావో అభియాన్ కావచ్చు లేదా ఎల్‌పిజి సబ్సిడీ వదులుకోవాలంటూ ప్రజలను ప్రోత్సహించడం కావచ్చు అన్నీ గత కొన్నేళ్లుగా ప్రజల ఉమ్మడి భాగస్వామ్యానికి ప్రధాన వేదికలుగా మారాయి. ప్రజా భాగస్వామ్యం సాధించిన ఈ మార్పు స్ఫూర్తిగా కరోనా మహమ్మారిని కూడా దేశం విజయవంతంగా ఎదుర్కొనగలిగింది. నేడు సైతం 140 కోట్ల మంది భారతీయులు అతి పెద్ద ప్రపంచ సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నారు.

గత 12 సంవత్సరాలుగా దేశంలో రాజకీయ సుస్థిరత ఏర్పడటంతో అభివృద్ధికి అసాధారణమైన ఉత్తేజం లభించిందని కేంద్ర కేబినెట్ ప్రముఖంగా ప్రస్తావించింది. గత కొన్నేళ్ల కాలంలో భారత మౌలిక వసతుల రంగంలో ఏర్పడిన వేగం ఇందుకు స్పష్టమైన ఉదాహరణ. ఈ రాజకీయ సుస్థిరతను ఆసరా చేసుకుని భారతదేశం ప్రపంచ దేశాలను, ప్రపంచ ఇన్వెస్టర్లను సానుకూలంగా ప్రభావితం చేయగలుగుతోంది.

గత 12 సంవత్సరాల కాలంలో పరిపాలనలో చైతన్యం, విధాన నిర్ణయాల్లో పారదర్శకత, దూరదృష్టి ప్రధానమంత్రి నాయకత్వానికి గీటురాళ్లుగా నిలిచాయి. ఈ కారణంగా భారతదేశం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మారింది.

**కేంద్ర మంత్రిమండలి**

1. చారిత్రక విజయం సాధించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని హృదయపూర్వకంగా అభినందించడంతో పాటు శుభాకాంక్షలు అందించింది.
2. పేదల సంక్షేమంలోను, సమాజంలో నిరాదరణకు గురవుతున్న వర్గాల సాధికారతలోను ఆయన నాయకత్వంలో సాధించిన విజయాలకు కృతజ్ఞతలు తెలియచేసింది.
3. గౌరవ ప్రధానమంత్రి నాయకత్వంలో అనుసరించిన విధానాల కారణంగా 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుండి వెలుపలికి రావడాన్ని ప్రశంసించింది.
4. అకుంఠిత అంకిత భావం, కఠిన శ్రమతో అవిశ్రాంతంగా దేశానికి సేవలందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియచేసింది.
5. సమ్మిళిత అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం చేస్తున్న కృషిని ప్రశంసించింది.
6. జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో, దేశ ప్రయోజనాల పరిరక్షణలోను ఆయన సమర్థ నాయకత్వాన్ని కొనియాడింది.
7. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే దిశగా ఆయనకున్న దూరదృష్టితో కూడిన సంకల్పానికి, నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

కేంద్ర కేబినెట్ గౌరవ ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియచేయడంతో పాటు ఆయన మంచి ఆరోగ్యంతో దీర్ఘ కాలం జీవించాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసింది.

గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో భారత్ స్వయం–సమృద్ధ, సురక్షిత, సుసంపన్న దేశంగా నూతన శిఖరాలు అధిరోహిస్తూనే ఉంటుందని, గర్వించదగ్గ దేశంగా తలెత్తుకు నిలుస్తుందని; 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు మార్గాన్ని పటిష్ఠం చేసుకుంటుదన్న నమ్మకం కేంద్ర కేబినెట్ వ్యక్తం చేసింది.

# చరిత్రాత్మక నాయకత్వం, ప్రపంచ ప్రశంసలు
# నవ భారత్, సాధికార భారత్

**ప్రజాస్వామిక నాయకత్వంలో ఒక చారిత్రక ఘట్టాన్ని నమోదు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్‌కు సుదీర్ఘ కాలంగా ఎన్నికై, సేవలందిస్తూ అధికారంలో ఉన్న నాయకుడుగా రికార్డు నెలకొల్పారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రపంచ నాయకులందరూ ఆయనకు అభినందన సందేశాలు పంపారు. ఆయన పరివర్తిత పాలనను; సమ్మిళిత, సాధికార భారత్ కోసం ఆయన ప్రదర్శించిన దార్శనికతను, అంతర్జాతీయ యవనికపై "ప్రపంచ దక్షిణ" ప్రాంత దేశాలకు ఒక స్వరంగా మారడంలో ఆయన పోషించిన పాత్రను కొనియాడారు.**

భారతదేశానికి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై, అత్యధిక కాలం ప్రధానమంత్రిగా పని చేస్తున్న ప్రభుత్వాధినేతగా ప్రపంచవ్యాప్తంగా నాయకులందరి నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాలు అందుకున్నారు. మోదీని మిత్రుడు, సోదరుడు, మెంటార్ గా భూటాన్ ప్రధాని త్సెరింగ్ టోబ్గే అభివర్ణించారు. శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిస్సానాయకే హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తూ ఉభయ దేశాల మధ్య దీర్ఘకాలికంగా నెలకొన్న బంధాన్ని మరింత పటిష్ఠం చేయడానికి శ్రీలంక నిబద్ధతను పునరుద్ఘాటించారు.



**చారిత్రక విజయం నమోదు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా అభినందించారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజాసేవలో ఆయన చూపిన అంకిత భావానికి, నాయకత్వ పటిమకు ఇది నిదర్శనమని ఆయన అభివర్ణించారు. ఉభయ దేశాల ద్వైపాక్షిక బంధాన్ని పటిష్ఠం చేసుకోవడానికి, ఉభయ దేశాల ప్రజలకు అవకాశాలు విస్తరించేందుకు మలేషియా నిబద్ధతను పునరుద్ఘాటించారు.**



చారిత్రక విజయం సాధించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినూబూ అభినందించారు. వరుసగా మూడు విడతలుగా భారత ప్రజలు మోదీ నాయకత్వంపై ఎనలేని విశ్వాసం, నమ్మకం ఉంచారని ప్రశంసించారు. ఈ చారిత్రక విజయం నమోదైనందుకు పిఎం మోదీని కెన్యా అధ్యక్షుడు విలియం సమోఈ రూటో కూడా అభినందించారు.

భారతదేశ చరిత్రలో అత్యంత సుదీర్ఘకాలం ప్రధాన మంత్రిగా పని చేసిన నరేంద్ర మోదీని ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ అభినందించారు. తాము ఇటీవల రోమ్‌లో సమావేశమైన విషయం ఆమె గుర్తు చేసుకుంటూ.. ఉభయ దేశాల ప్రజల ప్రయోజనం కోసం భారత్, ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడానికి తన నిబద్ధతను వ్యక్తం చేశారు.



- భారతదేశ చరిత్రలో సుదీర్ఘ కాలంగా ప్రధాన మంత్రిగా పనిచేస్తున్న పిఎం నరేంద్ర మోదీని దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్ అభినందించారు.
- భారత్ కు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై సుదీర్ఘ కాలంగా నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రిగా విజయ కేతనం ఎగురవేసినందుకు నరేంద్ర మోదీని డానిష్ ప్రధాని మెట్టె ఫ్రెడరిక్సెన్ అభినందించారు.



- భారతదేశానికి సుదీర్ఘకాలంగా నాయకత్వం వహిస్తున్న ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభినందించారు.



భారతదేశ చరిత్రలో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించినందుకు పిఎం మోదీని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడ్యులైడ్స్ అభినందించారు. ఇది దశాబ్దాల అంకిత సేవాభావం, నాయకత్వం సాధించిన విజయమని ఆయన అభివర్ణించారు.

- చారిత్రక విజయం నమోదు చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని గ్రీస్ ప్రధాని కైరియాకోస్ మిత్సోటకిస్, జర్మన్ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, పపువా న్యూ గినియా ప్రధాని జేమ్స్ మరాపే కూడా అభినందించారు. వారు పిఎం నరేంద్ర మోదీని ఒక "రోల్ మోడల్'గాను, 'అసాధారణ నాయకుడు'గాను అభివర్ణించారు.



- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వ్యవహారాల్లో ప్రముఖ స్వరంగా మారిందని ట్రినిడాడ్ టుబాగో ప్రధాని కమలా పెర్సాద్-బిస్సేసర్ అన్నారు.




కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు

# మౌలిక సదుపాయాల కల్పనకు నవోత్తేజం

## అహ్మదాబాద్ మెట్రోకు ఆమోదం

**ఎన్‌డిఏ ప్రభుత్వం పుష్కర కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర మంత్రిమండలి జూన్ 10న సమావేశమైంది. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, అత్యధిక కాలం పదవిలో కొనసాగుతున్న ప్రధానమంత్రిగా నిలిచిన నరేంద్ర మోదీని అభినందిస్తూ ఈ సందర్భంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దీంతోపాటు అహ్మదాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు విస్తరణ సహా అనేక మౌలిక సదుపాయాల కల్పనపై కీలక ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసింది...**

**నిర్ణయం: అహ్మదాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు (కోటేశ్వర్ రోడ్-విమానాశ్రయ కారిడార్) 'ఫేజ్-2ఏ'కు ఆమోదం.**

**ప్రభావం:** ఇది 6.032 కిలోమీటర్ల పొడవైన కారిడార్ కాగా, దీని పరిధిలో (4 ఎలివేటెడ్, 1 భూగర్భ) 5 స్టేషన్లు ఉన్నాయి. ఫేజ్-2(ఏ) అమలుద్వారా అహ్మదాబాద్-గాంధీనగర్ కారిడార్ 77.63 కిలోమీటర్ల మేర విస్తరిస్తుంది. దీని అంచనా వ్యయం ₹2,169.04 కోట్లు కాగా, కీలక ఆవాస-వాణిజ్య ప్రాంతాల జోడింపు ద్వారా ఇది విమానాశ్రయానికి నిరంతర అనుసంధానం కల్పిస్తుంది. దీంతోపాటు ప్రజా రవాణా రంగం బలోపేతం అవుతుంది. తద్వారా అనుసంధానం మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు, పర్యావరణ ప్రయోజనాలు, ఆర్థిక వృద్ధి సహా జనజీవన నాణ్యత మెరుగుదలకు భరోసా లభిస్తుంది.

**నిర్ణయం: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 'జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్' (జీపీఆర్ఏ) నిర్మాణానికి ఆమోదం.**

**ప్రభావం:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరంలో... ముఖ్యంగా రాష్ట్రంలో ఇది తొలి 'జీపీఆర్ఏ' ప్రాజెక్టు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గృహవసతి కల్పన ద్వారా వారిపై ఆర్థిక భారం తగ్గిస్తూ, నైతిక స్థైర్యం పెంచడం ఈ ప్రతిపాదన లక్ష్యం. ఉద్యోగులు కార్యాలయ సమీపంలో నివాసాలు ఏర్పాటుచేయడంవల్ల విధుల సమర్థ నిర్వహణతోపాటు ప్రభుత్వ పనితీరులో సమర్థతకు ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుంది. దీని అంచనా వ్యయం ₹1,234.91 కోట్లు కాగా, నిర్మాణ దశలో ఏటా సుమారు 7 లక్షల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా.

**నిర్ణయం: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కేంద్ర ప్రభుత్వ 'జనరల్ పూల్' కార్యాలయ సముదాయ నిర్మాణానికి ఆమోదం.**

**ప్రభావం:** అంతర్జాతీయ స్థాయి పట్టణ కేంద్రంగా రూపుదిద్దుకుంటున్న సరికొత్త నగరం అమరావతికి ఈ ప్రాజెక్టు మణికిరీటం వంటిది. వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేయడం ద్వారా స్థల డిమాండును తీర్చడం ఈ ప్రతిపాదన ప్రధాన లక్ష్యం. ఈ ఏకీకరణతో వివిధ శాఖల మధ్య సమన్వయం మెరుగుపడటమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వ సేవల సామర్థ్యం, నాణ్యత కూడా ఇనుమడిస్తాయి. ఈ ప్రాజెక్టు వ్యయం ₹1,299.08 కోట్లు కాగా, నిర్మాణ దశలో ఏటా సుమారు 7 లక్షల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా.

ముఖపత్ర కథనం

న్యాయ సంహితకు రెండేళ్లు

# స్వదేశీ న్యాయ వ్యవస్థ నవోదయానికి రెండేళ్లు సరికొత్త దిశ



*ఏ నాగరిక సమాజంలోనైనా బలమైన పునాది వంటి న్యాయ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. ఈ దృక్పథంతోనే బానిసత్వ భావజాలం నుంచి పుట్టిన, ఒకటిన్నర శతాబ్దాలకు పైగా శిక్షా విధానం ప్రాతిపదికగా కొనసాగిన 3 వలస పాలన కాలపు చట్టాలను భారత్ రద్దు చేసింది. అటుపైన వాటి స్థానంలో 2024 జూలై 1 నుంచి కొత్త చట్టాలను అమలులోకి తెచ్చింది. ఈ మేరకు పూర్తి స్వదేశీ ప్రక్రియ ద్వారా రూపొందిన 'భారతీయ న్యాయ సంహిత', 'భారతీయ నాగరిక సురక్షా సంహిత', 'భారతీయ సాక్ష్య అధినియం' రెండేళ్ల కిందట అమలులోకి వచ్చాయి. ఇవి శిక్ష ప్రాతిపదికగా కాకుండా న్యాయ ప్రదానంపై దృష్టి నిలిపే నవ శకానికి నాంది పలికాయి. రెండు శతాబ్దాల తర్వాత వలసవాద ఆధిపత్యాన్ని వదిలించుకున్న భారత్, ఎట్టకేలకు 21వ శతాబ్దంలో తన సొంత చట్టాలను రూపొందించుకుంది. దీంతో రెండేళ్లుగా న్యాయ సంబంధిత భాష, విధానాలు మారిపోవడంతో పౌరులు, పోలీసులు, న్యాయస్థానాలకు ఎంతో సౌలభ్యం కలిగింది. ఈ పరిణామాత్మక మార్పు ద్వారా స్వదేశీ న్యాయ వ్యవస్థ ఆవిర్భావానికి దేశ ప్రజానీకం ప్రత్యక్ష సాక్షులయ్యారు...*



**1** చండీగఢ్‌లో ఒక వాహన చోరీ కేసుపై ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నమోదైన కేవలం 2 నెలల 11 రోజులకే న్యాయస్థానం తీర్పునిచ్చింది. మరొక సందర్భంలో సామాజిక అలజడి సృష్టించే ప్రయత్నం చేసిన నిందితుడిపై కేవలం 20 రోజుల్లోనే విచారణ ముగించి, శిక్ష విధించారు.

**2** దేశ రాజధాని ఢిల్లీలో ఓ కీలకమైన కేసుకు సంబంధించి 'ఎఫ్ఐఆర్' దశ నుంచి తుది తీర్పు వరకు విచారణ కేవలం 60 రోజుల్లో పూర్తికాగా, నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష పడింది.

**3** బీహార్ లోని ఛాప్రాలో ఒక హత్య కేసుపై 'ఎఫ్ఐఆర్' నమోదు తర్వాత కేవలం 14 రోజుల్లోనే అభియోగపత్రం దాఖలైంది. ఈ పరిణామాన్ని సత్వర న్యాయ ప్రదానంలో కీలక మలుపుగా పరిగణించవచ్చు.

దేశంలోని రాష్ట్రాలన్నిటా కొత్త చట్టాల సంపూర్ణ అమలుకు మూడేళ్ల గడువు నిర్దేశించినా, రెండేళ్లలోనే పూర్తిగా అమలులోకి రావడం విశేషం. ఈ నేపథ్యంలో 'భారతీయ న్యాయ సంహిత' (బీఎన్ఎస్) సామర్థ్యాన్ని, ప్రభావాన్ని కొన్ని ఉదాహరణలు ప్రస్ఫుటం చేస్తున్నాయి. సామాన్యుల ప్రయోజనాల పట్ల అంకితభావంతో, ప్రజా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి చేస్తే సత్ఫలితాలు సిద్ధిస్తాయని ఈ మార్పు రుజువు చేస్తోంది. ఈ దృక్పథం ఫలితంగా నేడొక నవ్య న్యాయ శకం 'నవ భారతం' ఎదుట సాక్షాత్కరించింది. 'శిక్షకన్నా న్యాయమే ప్రధానం' అనే భావనతో తమకు న్యాయం చేయడానికి నేటి నవ భారతంలో కొత్త చట్టాలు రూపొందాయని పౌరులు విశ్వసిస్తున్నారు. ఈ మూడు స్వతంత్ర భారత చారిత్రక చట్టాలు 'పౌరుడే ప్రథమం-న్యాయమే ప్రధానం' సూత్రం ప్రాతిపదికగా న్యాయ స్వభావాన్ని పూర్తిగా పునర్నిర్వచించాయి. ఇవన్నీ పౌర-కేంద్రకం, సర్వజన సౌలభ్యం, భారతీయ విలువల ఆధారితమైనవి కావడం గమనార్హం.

భారతీయత స్ఫూర్తి నిండిన ఈ కొత్త చట్టాలు డిజిటల్ ప్రక్రియల ద్వారా 'నిర్దిష్ట కాలపరిమితి సహిత న్యాయ ప్రదాన' ప్రతీకలుగా నిలిచాయి. రెండేళ్లలో సాధించిన విజయాలను పరిశీలిస్తే- 'బీఎన్ఎస్' కింద 63 లక్షలకు పైగా 'ఎఫ్ఐఆర్'లు నమోదవగా, సుమారు 52 లక్షల కేసులలో అభియోగపత్రాలు లేదా తుది నివేదికల సమర్పణ పూర్తయింది. గతకాలపు చట్టాల ప్రకారం 60 రోజుల గడువులో అభియోగపత్రం దాఖలు లేదా తుది నివేదికల సమర్పణ సుమారు 50 శాతంగా ఉండేది. అయితే, కొత్త చట్టాల నిబంధనలతో ఈ రెండేళ్లలో 61 శాతానికి పైగా నమోదైంది. అలాగే, 90 రోజుల్లోగా అభియోగపత్రం దాఖలు చేయాల్సిన కేసులలో పాత చట్టాల అమలు రికార్డు 39 శాతం కాగా, ఇప్పుడు 51 శాతానికి పైగా నమోదైంది. మరోవైపు ఈ రెండేళ్ల వ్యవధిలో 'జీరో ఎఫ్ఐఆర్'ల సంఖ్య కూడా దాదాపు 60,000కు చేరింది. లైంగిక నేరాల వంటి సున్నిత కేసులలో ప్రస్తుత చట్టపరమైన మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తదనుగుణంగా ఇలాంటి నేరాలపై 2 నెలల్లోగా అభియోగపత్రం దాఖలు 2018లో (పాత చట్టాల కింద) 44 శాతం కాగా, నేడు 71 శాతానికి పెరిగింది. అంతేకాకుండా ఫోరెన్సిక్ సామర్థ్యం కూడా వేగంగా విస్తరించింది.

### సకాలంలో న్యాయం: ప్రధాన ప్రమాణం

న్యాయం సకాలంలో లభించడమే దానికి ప్రాథమిక కొలమానం.




> **మన దేశ చరిత్రలో 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత-2023, భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ సాక్ష్య అధినియం-2023' ఓ కీలక ఘట్టాన్ని సూచిస్తాయి. వీటితో వలస పాలన కాలపు చట్టాలకు కాలం చెల్లడమే కాకుండా ప్రజా సేవ, సంక్షేమంపై దృష్టి సారించే చట్టాల నవ శకం ఆవిర్భవించింది. సంస్కరణలపై భారత్ నిబద్ధతకు ఇదొక నిదర్శనం.**
>
> – *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

"న్యాయంలో జాప్యం - న్యాయ నిరాకరణే" అన్నది న్యాయ వ్యవస్థలో నానుడి. అందుకే, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ



నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) ద్వారా సత్వర న్యాయం దిశగా ప్రభుత్వం గణనీయ చర్యలు చేపట్టింది. అభియోగపత్రాల సత్వర దాఖలు, వేగంగా తీర్పులివ్వడంపై ప్రధానంగా దృష్టి సారించింది. 'పౌరుడే ప్రథమం' అనే 'బీఎన్ఎస్' మూల సూత్రాన్ని ప్రతిబింబిస్తూ– కేసులలో ప్రతి దశనూ సంపూర్ణం చేసే దిశగా నిర్దిష్ట కాలపరిమితిని విధించింది. "జీరో ఎఫ్ఐఆర్" భావనకు చట్టపరంగా పటిష్ట మద్దతు లభించింది. నేరం రుజువు కాకుండా విచారణ ఖైదీలుగా వ్యక్తులను నిర్బంధించరాదన్నది ఈ కొత్త చట్టంలోని మరో మానవతా కోణం. మూడేళ్లకన్నా తక్కువ కారాగార శిక్ష విధించే నేరాలపై కేసులలో నిందితుల అరెస్టుకు ఇప్పుడు ఉన్నతాధికారి ఆమోదం తప్పనిసరి. అలాగే, స్వల్ప నేరాలకు బెయిలివ్వడాన్ని తప్పనిసరి చేస్తూ నిబంధనలున్నాయి. స్వల్ప నేరాల్లో శిక్షగా సామాజిక సేవకు అవకాశం కల్పించారు. దీనివల్ల సమాజ శ్రేయస్సు దృష్ట్యా నిందితులు సానుకూల వైఖరితో ముందుకు సాగే వెసులుబాటు కలుగుతుంది. తొలిసారి నేరం చేసిన వారి విషయంలోనూ ఈ చట్టం వివేచన ప్రదర్శిస్తుంది. ఈ దిశగా 'బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్' రెండూ బాధితుల విషయంలో అవగాహనను ప్రదర్శిస్తాయి. చట్టం వారికి దృఢమైన రక్షణ కల్పిస్తుందన్న భరోసా ఇస్తున్నాయి. అభియోగపత్రం దాఖలు నుంచి తీర్పు ప్రకటించే దాకా ప్రతి దశకూ ఒక కాలపరిమితి నిర్దేశితమైంది. ఈ చట్టం అమలులోకి రావడంతో పాత చట్టాలలో భాగంగా విచారణ ఖైదీలుగా జైళ్లలో మగ్గుతున్న నిందితులు వేలాదిగా విడుదలయ్యారు. పౌరులకు సాధికారత సహా వారి హక్కుల పరిరక్షణలో ఓ కొత్త వ్యవస్థకు, చట్టానికి గల అపార సామర్థ్యానికి ఇది నిదర్శనం.

### ప్రజాస్వామ్య వాస్తవ స్ఫూర్తి పునరుద్ధరణ

'వికసిత భారత్' సంకల్ప సాకారం దిశగా ప్రస్థానంలో ఈ చట్టాల ఆవశ్యకతను అవగతం చేసుకోవడం అత్యంత అవశ్యం. మన దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చిందేగానీ, బ్రిటిష్ పాలకుల అణచివేత–దోపిడీలకు ఉపకరణాలుగా రూపొందించుకున్న చట్టాలు మాత్రం కొనసాగాయి. ఈ నేపథ్యంలో 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్య పోరాటం వలస పాలకుల పునాదులను కదిలించి, దేశం నలుమూలలా వారికి సవాలు విసిరింది.

దీంతో బ్రిటిష్ పాలకులు 1860లో 'భారత శిక్షాస్మృతి' (ఐపీసీ)ని, అటుపైన కొన్నేళ్లకు 'నేరశిక్షా స్మృతి' (సీఆర్పీసీ)ని ప్రవేశపెట్టారు. ఆనాడు పౌర సంక్షేమంతో నిమిత్తం లేకుండా కేవలం బ్రిటిష్ పాలన రక్షణ కోసమే ఈ చట్టాలు రూపొందాయి. వారి అణచివేత ధోరణి ఆ చట్టాల స్వరూపంలోనే ప్రస్ఫుటమవుతుంది. హత్యలు లేదా మహిళలపై అఘాయిత్యాలు వంటి హేయమైన నేరాలతో పోలిస్తే– ప్రభుత్వ

# న్యాయ సేవా సౌలభ్యంలో నవశకం




*బ్రిటిష్ హయాంలో 19వ శతాబ్దం నాటి చట్టాల సంకెళ్ల నుంచి మనం విముక్తులమయ్యాం. ప్రస్తుత 21వ శతాబ్దపు అత్యంత కీలక సంస్కరణతో భారత్ తనదైన చట్టాలను రూపొందించుకుంది. న్యాయం, సమానత్వం, నిష్పక్షపాతమనే మూల సూత్రాలను పాదుకున్న చట్టాలివి. వాస్తవికార్థంలో– నవ భారత స్ఫూర్తికి ప్రతీకగా ఇది రాజ్యాంగ నిర్దేశాలను ప్రతిఫలిస్తుంది...*

## శిక్ష కాదు: న్యాయమే లక్ష్యం

- బ్రిటిష్ కాలపు 150 ఏళ్ల నాటి చట్టాల నుంచి విముక్తి.
- కొత్త చట్టాల సంపూర్ణ అమలు ద్వారా ప్రాథమిక 'ఎఫ్ఐఆర్' దశ నుంచి సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) దాకా సుమారు మూడేళ్లలోగా న్యాయ ప్రదానానికి భరోసా.
- దర్యాప్తు ముగింపు, అభియోగపత్రం దాఖలు, అభియోగాల నమోదు, తీర్పు వెల్లడి దశలకు కొత్త చట్టాలు నిర్దిష్ట కాలపరిమితిని నిర్దేశిస్తున్నాయి.
- ఏడేళ్లు.. అంతకన్నా ఎక్కువ కారాగార శిక్షకు అవకాశం గల అన్ని నేరాల పైనా విచారణలో ఫోరెన్సిక్ దర్యాప్తు తప్పనిసరి.

### ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం

ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాల నిరోధం, నిర్మూలన దిశగా భారతీయ న్యాయ సంహిత–2023 కఠిన నిబంధనలతో రూపొందింది.



ఖజానాను దోచుకోవడం, రైలు మార్గాల ధ్వంసం లేదా బ్రిటిష్ రాచరికాన్ని అవమానించడం వంటి నేరాలపై దోషులకు శిక్ష విధించడానికే వారు ప్రాధాన్యమిచ్చారు.

స్వాతంత్ర్యం వచ్చాక కూడా దశాబ్దాల తరబడి భారత చట్టాలు ఆనాటి శిక్షాస్మృతి చుట్టూ పరిభ్రమించడం దురదృష్టకర వాస్తవం. కాలానుగుణ సవరణలు చేసినా, ఆ చట్టాల ప్రాథమిక చట్రం మాత్రం మారలేదు. బ్రిటిష్ పాలన బలోపేతమే ధ్యేయంగా, న్యాయ ప్రదానంకన్నా శిక్ష విధించడమే ప్రధానంగా, వలస పాలన రక్షణే లక్ష్యంగా ఈ చట్టాలు అమలయ్యాయి. ఈ పరిస్థితుల నడుమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ– 'బానిస మనస్తత్వం' నుంచి విముక్తం కావడంపై ప్రతినబూనారు. దాంతో శిక్షాస్మృతి సంస్కరణ దిశగా ఆ రోజునే నిర్ణయాత్మక ముందడుగు పడింది. 'అమృత కాలం'లో అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే మహా సంకల్పం పూనడం సహా వలస కాలపు బానిసత్వ ఆనవాళ్లను వదిలించుకునే దిశగా ప్రభుత్వం చొరవ చూపింది. ఈ ప్రగతి ప్రస్థానంలో భాగంగా 2024 జూలైలో దీర్ఘకాలిక ప్రభావం చూపగల 'భారతీయ న్యాయ సంహిత'ను చట్టంగా రూపొందించింది.

వాస్తవానికి ఐపీసీ (1860), సీఆర్పీసీ (1898), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (1872)లను ఆనాడు బ్రిటిష్ పార్లమెంటు ఆమోదించింది. ఈ నేపథ్యంలో దేశీయ చట్టాలు 'బీఎన్ఎస్ఎస్, బీఎన్ఎస్, బీఎస్ఏ' ఇప్పుడు అమలులోకి వచ్చాయి. శిక్ష విధించడం మాత్రమే కాకుండా న్యాయ ప్రదానంపై ప్రధానంగా దృష్టి సారించే నేర విచారణ న్యాయ వ్యవస్థకు ఈ మూడు చట్టాలూ పునాది వేశాయి. సరళ, సుస్పష్ట, పారదర్శక, జవాబుదారీ సమ్మిళిత ప్రక్రియల ద్వారా 'న్యాయ సౌలభ్యం' కల్పించే భావన నేడు సాకారమైంది. తద్వారా భారతీయ న్యాయ వ్యవస్థ వాస్తవిక స్ఫూర్తిని ఈ మూడు కొత్త చట్టాలు ప్రతిబింబిస్తున్నాయి. నిజానికి, స్వాతంత్ర్యానంతరం కొన్ని దశాబ్దాలకు ఈ చట్టాలు తొలిసారిగా న్యాయ వ్యవస్థకు మానవీయ కోణాన్ని జోడించాయి. "ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల యొక్క" అనే త్రిసూత్ర ప్రజాస్వామ్య వాస్తవికతను బలోపేతం చేశాయి.

తదనుగుణంగా స్వతంత్ర భారత న్యాయ సంహిత 'సమానత్వం, సామరస్యం, సామాజిక న్యాయం' అనే ఆదర్శాలకు ప్రతిరూపంగా ఆవిర్భవించింది. 'చట్టం దృష్టిలో అందరూ సమానమే'నన్నది దేశవ్యాప్తంగా ఒకప్పుడు తరచూ వినిపించే నానుడి. కానీ, ఆచరణ తద్భిన్నంగా ఉండేది.. పేద, బలహీన వర్గాల వారికి చట్టమంటే భయమే తప్ప భరోసా ఉండేది కాదు. కోర్టు లేదా పోలీస్ స్టేషన్ కు వెళ్లడమంటే అవమానకర అనుభవంగా పరిగణించేవారు. అయితే, ఈ సామాజిక



*శిక్ష నుంచి న్యాయ ప్రదానం దాకా... కర్తవ్య పథ్లో న్యాయశాఖ రథం*

> **భారత నేరవిచారణ న్యాయ వ్యవస్థను నియంత్రించే ఈ మూడు కొత్త చట్టాలు 21వ శతాబ్దపు అత్యంత కీలక సంస్కరణకు ప్రతీకలు. 'పౌరులే ప్రథమం', 'గౌరవమే ప్రధానం', 'న్యాయ ప్రదానమే ధ్యేయం' అనే సూత్రాలు ఈ కొత్త చట్టాలకు పునాదిగా నిలుస్తాయి. తదనుగుణంగా మన పోలీసు వ్యవస్థ నేడు లాఠీకి బదులుగా డేటా (సమాచారం) మీద, కఠినమైన విచారణ పద్ధతులకు (థర్డ్ డిగ్రీ) బదులు శాస్త్రీయ సాక్ష్యాలపైనా ఆధారపడుతోంది.**
>
> – *అమిత్ షా,*
> *కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి*

దృక్పథాన్ని 'భారతీయ న్యాయ సంహిత' ఇవాళ పూర్తిగా మార్చేస్తోంది. దేశ చట్టాలు సమానత్వానికి హామీ ఇస్తాయనే నమ్మకం ప్రజల్లో విస్తృతమవుతోంది. రాజ్యాంగం హామీ ఇచ్చిన వాస్తవ సామాజిక న్యాయం ఇదే.

**ప్రజానీకంలో బలపడిన భద్రతా భావం**

ఏ దేశానికైనా నిజమైన బలం దాని ప్రజలే.. దేశంలోని చట్టాల నుంచే వారికి ఆ శక్తి సంక్రమిస్తుంది. కాబట్టే, తాము చట్టాన్ని పాటించే పౌరులమని వారు సగర్వంగా చాటుకుంటారు. చట్టంపై ప్రజలకుగల ఈ నిబద్ధతే దేశానికి అతిపెద్ద సంపద. నియమనిబంధనలు, చట్టాలు కాలానుగుణంగా ఉంటేనే అవి సమర్థంగా పనిచేయగలవు. నేడు ప్రపంచం శరవేగంగా మారుతుండటంతో నేరాల స్వభావం కూడా మారిపోతూ, కొత్త నేర పద్ధతులు పుట్టుకొస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో 19వ శతాబ్దపు వ్యవస్థలు నిస్తేజమై పోయాయి కాబట్టి, వాటిని ఆధునికీకరిస్తూ వాస్తవిక భారతీయ స్ఫూర్తితో తీర్చిదిద్దారు. ఇవాళ డిజిటల్ సాక్ష్యమే కీలకమైనదిగా పరిగణనలో ఉంది. దర్యాప్తు సందర్భంగా సాక్ష్యాల తారుమారు నిరోధంతోపాటు ప్రక్రియ మొత్తాన్నీ వీడియో తీయించడం తప్పనిసరి చేశారు. అలాగే, కోర్టులతోపాటు పోలీసులు నేరుగా ఫోన్ లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా సమన్లు

# డిజిటల్ ప్రక్రియల ద్వారా సకాలంలో న్యాయం

## కొత్త చట్టాలకు రెండేళ్లు: సాధించిన విజయాలు

**కాలపరిమితి నిర్దేశిత ప్రక్రియ + సాంకేతికత = విశ్వాసం**




60 రోజుల్లో చార్జిషీట్/ తుది నివేదిక సమర్పణ - పాటింపు శాతం

- **50.92%** — 2024
- **61.11%** — 2026

90 రోజుల్లో చార్జిషీట్/ తుది నివేదిక సమర్పణ - పాటింపు శాతం

- **39.56%** — 2024
- **51.28%** — 2026

**35.06** లక్షలు... ఇ-ఎవిడెన్స్‌తో సృష్టించిన సాక్ష్యాల ఐడీలు

బీఎన్ఎస్ ఆధ్వర్యంలోని 'ఎఫ్ఐఆర్'లు
**63.08** లక్షలు



చార్జ్ షీట్లు/తుది నివేదికలు
**51.95** లక్షలు

**59,572** నమోదైన మొత్తం 'జీరో ఎఫ్ఐఆర్'లు





జారీ చేయవచ్చు. సాక్షుల వాంగ్మూలాన్ని ఆడియో–వీడియో రికార్డ్ చేసేందుకు అనుమతి ఉంది. డిజిటల్ సాక్ష్యాలు కోర్టులో ఆమోదయోగ్యమే కాకుండా న్యాయ ప్రదానానికి పునాదిగా నిలుస్తాయి. దీనివల్ల నేరగాళ్లను నిర్బంధించడంలో అనవసర జాప్యం తొలగిపోతుంది. జాతీయ భద్రతకూ ఈ మార్పులు ఎంతో అవసరం. డిజిటల్ సాక్ష్యాలు, సాంకేతిక పరిజ్ఞాన ఏకీకరణతో ఉగ్రవాదంపై పోరు జోరందుకుంది. కొత్త చట్టాల ప్రకారం, ఉగ్రవాదులు, ఉగ్రవాద సంస్థలు ఇకమీదట చట్టపరమైన సంక్లిష్టతలను తమ అవసరానుగుణంగా వాడుకోవడం సాధ్యం కాదు.

ఈ చట్టాలు ప్రతి శాఖలో కార్యాచరణ సామర్థ్యాన్ని ఇనుమడింపజేసి, దేశ ప్రగతిని వేగిరపరచాయి. చట్టపరమైన అడ్డంకుల తొలగింపుతో అవినీతి అంతమై, పెట్టుబడులపై సానుకూల ప్రభావం కనిపిస్తోంది. లోగడ వ్యాజ్యాలు ఏళ్ల తరబడి కొనసాగుతాయనే భయంతో పెట్టుబడిదారులు భారత్ లో అడుగుపెట్టడానికి వెనుకాడే పరిస్థితి ఉండగా, ఆ భయం ఇప్పుడు పూర్తిగా తొలగిపోయింది. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతోంది.

లైంగిక నేరాల కేసులలో 2 నెలల్లోగా ఛార్జిషీట్లు దాఖలు నిబంధన పాటింపు శాతం




**ఫోరెన్సిక్ సామర్థ్యం విస్తరణ**

**16** 'ఎన్ఎఫ్ఎస్యు' (నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీలు)లలో ప్రతిపాదితం/నిర్వహణలోగలవి 9 కాగా, అదనంగా 7 ఏర్పాటుకు ఆమోదం.

**15** 'సీఎఫ్ఎస్ఎల్' (సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ) లలో ప్రతిపాదితం/ నిర్వహణలోగలవి 7 కాగా, అదనంగా 8 ఏర్పాటుకు ఆమోదం.

**7+** సంవత్సరాలకు పైగా శిక్ష విధించే వీలున్న నేరాల దర్యాప్తులో ఫోరెన్సిక్ పరీక్ష-నిపుణుల ప్రమేయం తప్పనిసరి.



**విస్తృత సంప్రదింపులతో స్వతంత్ర భారత స్వీయ న్యాయ సంహిత ఆవిర్భావం.**

రాజ్యాంగం స్ఫూర్తితో, 75వ రాజ్యాంగ వార్షికోత్సవం సందర్భంగా 2024 జూలై 1న 'బీఎన్ఎస్' అమలులోకి రావడం కీలక ఘట్టంగా నిలిచింది. రాజ్యాంగ నిర్దేశిత ఆదర్శాలను సాకారం చేసే దిశగా ఇదొక నిర్ణయాత్మక ముందడుగు. ఈ కొత్త న్యాయ సంహిత దేశానికొక సమగ్ర పత్రంగా పరిగణనలోకి వచ్చినట్లుగానే, దాని రూపకల్పన ప్రక్రియకూ విస్తృత ప్రాధాన్యముంది. ఎందుకంటే- దేశవ్యాప్తంగా గల ప్రముఖ రాజ్యాంగ నిపుణులు, న్యాయవేత్తల అవిరళ కృషిని ఇది ప్రతిబింబిస్తుంది.

ఈ చట్టంలో భారతీయత స్ఫూర్తి నింపడం ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం 2019లో విస్తృత సంప్రదింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయ విశ్వవిద్యాలయాలు, పార్లమెంటు సభ్యులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు, న్యాయ నిపుణులు, సామాన్యులు సహా అనేక వర్గాలను ఇందులో భాగస్వాములను చేసింది. ఇలా విస్తృత చర్చల అనంతరం బెజ్ బరువా, విశ్వనాథన్, మాలిమత్, మాధవ మీనన్ కమిటీల సిఫారసులను, కేంద్ర హోం వ్యవహారాల పార్లమెంటరీ స్థాయీ సంఘం 110 (2005), 111 (2006), 146 (2011) నివేదికలను పరిశీలించింది. అంతేకాకుండా గవర్నర్లు, ముఖ్యమంత్రులు, శాసనసభ్యులు, న్యాయమూర్తులు, న్యాయవ్యవస్థ, న్యాయ విశ్వవిద్యాలయాల సూచనలను పరిగణనలోకి తీసుకుంది. అటుపైన ఈ చట్టానికి ఓ ముసాయిదా రూపకల్పనలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతి వాక్యాన్నీ స్వయంగా సమీక్షించారు.

ఆ తర్వాత పార్లమెంటు ఆమోదం, రాష్ట్రపతి ఆమోద ముద్రతో స్వతంత్ర భారత చట్టాలపై ప్రతి పౌరుడికీ అవగాహన కల్పించే దిశగా విస్తృత ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టారు.

> **ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, సామూహిక దాడులను తొలిసారిగా కొత్త నేరవిచారణ చట్టాలలో నిర్వచించారు. దీనికితోడు పోలీసు, న్యాయ వ్యవస్థ, దర్యాప్తు తదితరాలకు కాలపరిమితులను కూడా తొలిసారి నిర్దేశించారు. పోలీసు, జైళ్లు, న్యాయవ్యవస్థ, దర్యాప్తు, ఫోరెన్సిక్స్ అనే ఐదు మూలస్తంభాలను డిజిటల్ రూపంలో అనుసంధానించారు.**
>
> – *అమిత్ షా,*
> *కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి*




# కొత్త చట్టాలలో సెక్షన్ల సవరణ: కొన్ని తొలగింపుమరికొన్ని కఠినతరం

*కొత్త నేర విచారణ సంస్కరణ చట్టాల్లో ప్రాథమ్యాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. బ్రిటిష్ పార్లమెంటు రూపొందించిన ఐపీసీ (163 ఏళ్ల నాటిది), సీఆర్‌పీసీ (125 ఏళ్ల నాటిది), సాక్ష్యాల చట్టం (150 ఏళ్ల నాటిది) ఆధారంగా నడిచే వ్యవస్థలో ఈ మార్పులు అనివార్యమయ్యాయి. మహిళలు, పిల్లలు, దేశ వ్యతిరేక నేరాల సంబంధిత సెక్షన్లకు 'భారతీయ న్యాయ సంహిత' ప్రాధాన్యమిచ్చింది. ఇది వలస పాలన నాటి చట్టాలకు భిన్నమైన విధానం. పాత చట్టాల్లో మహిళలు, పిల్లలు, దేశ వ్యతిరేక నేరాల కన్నా.. దేశద్రోహం, ప్రభుత్వ ఖజానాను దోచుకోవడం, ప్రభుత్వ అధికారులపై దాడి వంటి అంశాలకే అధిక ప్రాధాన్యం ఉండేది.*




**358** సెక్షన్లను భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో చేర్చగా, పాతకాలపు ఐపీసీ (1860)లో 511 సెక్షన్లు ఉండేవి.

**21** కొత్త సెక్షన్ల ద్వారా నేర నిర్వచనాలను చేర్చారు.



**41** సెక్షన్ల కింద విధించే కారాగార శిక్ష కాలం పెంచారు.

**82** రకాల నేరాలకు జరిమానా మొత్తం పెంచగా, 25 నేరాలకు తప్పనిసరి కనీస శిక్ష పద్ధతిని ప్రవేశపెట్టారు.

**19** సెక్షన్లను తొలగించడంతోపాటు 6 రకాల నేరాలకు 'సామాజిక సేవ'ను శిక్షగా నిర్దేశించారు.

స్వాతంత్ర్యం వచ్చాక 7 దశాబ్దాలుగా న్యాయ వ్యవస్థ ఎదుర్కొన్న సవాళ్లపై సమగ్ర చర్చ సాగింది. ఆచరణాత్మక వినియోగం, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా చట్టంలోని ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. 'సముద్ర మథనం' తరహాలో ఈ కఠిన, సుదీర్ఘ ప్రక్రియ ద్వారా 'అమృత కాలం' కోసం 'అమృత' ధారలా 'భారతీయ న్యాయ సంహిత' ఆవిర్భవించింది. విస్తృత సహకారంతో రూపుదిద్దుకున్న ఈ దేశీయ కొత్త న్యాయ సంహిత, భారత ప్రగతి ప్రయాణంలో ఒక కీలక మలుపుగా మారింది.

ఈ చట్టాలను 2024 జూలై 1న అమలులోకి తేవడంతో బ్రిటిష్ పాలన, వలసవాద బానిసత్వపు ఆనవాళ్లు మొత్తం సమసిపోయి, పూర్తి స్వదేశీ




**531** సెక్షన్లను 'బీఎన్ఎస్ఎస్'లో చేర్చగా, మునుపటి సీఆర్‌పీసీ (1973)లో 484 సెక్షన్లుండేవి... మొత్తం 14 సెక్షన్లను తొలగించారు.

**177** నిబంధనలను సవరించగా, 9 సెక్షన్లను, 39 ఉప సెక్షన్లను కొత్తగా చేర్చారు.

**44** కొత్త వివరణలు, అర్థాలను జోడించారు.

**35** సెక్షన్లలో నిర్దిష్టకాల పరిమితులను చేర్చారు.

**35** ఆడియో-వీడియో నిబంధనలను ప్రవేశపెట్టారు.







**170** సెక్షన్లను ఇందులో పొందుపరచగా, సాక్ష్యాల చట్టం-1872లో వాస్తవంగా 167 సెక్షన్లు ఉండేవి.

**24** రకాల మార్పులతో నిబంధనలను రూపొందించారు. రెండు సెక్షన్లు, ఆరు ఉప సెక్షన్లను జోడించి, మొత్తం 6 సెక్షన్లను తొలగించారు.

## చట్టంలో అభ్యంతరకరమైన పదజాలం

దేశంలో కొనసాగిన వలస పాలన కాలపు చట్టాలలో 2024 జూన్ 30 వరకూ స్వతంత్ర భారత స్ఫూర్తికి విఘాతం కలిగించే పదజాలం కనిపించేది. స్వాతంత్ర్యం తర్వాత 75 ఏళ్లు దాటినా ఆ చట్టాల అమలు ఆగలేదు. వాటిలో 'యునైటెడ్ కింగ్ డమ్ పార్లమెంట్', 'ప్రాంతీయ శాసనసభలు', 'క్రౌన్' (బ్రిటిష్ రాజు లేదా రాణి) ప్రతినిధులు, 'లండన్ గెజిట్', 'జ్యూరీ', 'యునైటెడ్ కింగ్ డమ్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ అండ్ ఐర్లాండ్', 'హర్ మెజెస్టీస్ గవర్నమెంట్' (రాణి గారి ప్రభుత్వం), 'లండన్ గెజిట్' నిర్దేశిత విధానాలు, 'బ్రిటిష్ క్రౌన్', 'ఇంగ్లాండ్' న్యాయస్థానాల సంప్రదాయాలు సహా 'బారిస్టర్' వంటి పదాలు లేదా ప్రస్తావనలు కనిపించేవి.



చట్టబద్ధ వ్యవస్థ రూపుదాల్చింది. ఇది భారత నేర విచారణ న్యాయ వ్యవస్థలో నవ శకానికి నాంది పలికింది. ఈ చట్టం పూర్తిగా అమల్లోకి రావడంతో, 'తారీకు మీద తారీకు' (వాయిదా మీద వాయిదా)గా ప్రాచుర్యంలో గల అనంత వాయిదాల పర్వానికి తెరపడింది. బాధితులకు మూడేళ్లలోపు న్యాయ ప్రదానం చేసే న్యాయ వ్యవస్థ ఇప్పుడు దేశంలో ఏర్పాటైంది. తత్ఫలితంగా రెండేళ్లలో భారత కొత్త చట్టాలు న్యాయ వ్యవస్థ స్వరూపాన్నే మార్చేశాయి. ఈ మార్పును ప్రతి పౌరుడూ నేడు ప్రత్యక్షంగా అనుభూతి చెందుతున్నాడు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలులోకి వచ్చిన 'బీఎన్ఎస్' వేగంగా పురోగమించే భారత దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ న్యాయ ప్రదానంలో నవ్యారంభానికి సంకేతంగా నిలిచింది.

**దేశంలో 2026 జూలై 1 నుంచి 'వికసిత భారత్ — జీ - రామ్ - జీ' అమలు**

# ఇప్పుడు 125 రోజుల ఉపాధికి గ్రామీణ భారతంలో హామీ

**ప్రగతి ప్రస్థానంలో పయనించే ఏ దేశంలోనైనా... ముఖ్యంగా గ్రామీణ భారతంలో నిరంతర జీవనోపాధి దిశగా ఏడాదిలో కనీసం 125 రోజులపాటు పని లభించడం అత్యావశ్యకం. ఈ దృక్కోణంతోనే కోవిడ్-19 సంక్షోభ సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 125 రోజుల పాటు పని కల్పించే 'గరీబ్ కల్యాణ్ రోజ్ గార్ గ్యారంటీ అభియాన్' కార్యక్రమాన్ని అమలు చేశారు. ఈ దూరదృష్టితోనే 'ఎంజీఎన్ఆర్ఇజీఏ' స్థానంలో 'వికసిత్ భారత్ — జీ-రామ్-జీ' (వికసిత్ భారత్ — గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్-గ్రామీణ్) చట్టం జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. దీనిలో భాగంగా నైపుణ్యంతో నిమిత్తం లేని శారీరక శ్రమకు సంసిద్ధత తెలిపే వయోజన సభ్యులున్న ప్రతి గ్రామీణ కుటుంబానికీ.. ప్రతి ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతన సహిత ఉపాధి హామీ లభించింది.**

భారత్ వంటి పురోగామి దేశంలో గ్రామీణాభివృద్ధితో ముడిపడకుండా 'వికసిత్ భారత్' స్వప్న సాకారం అసాధ్యం. అందుకే, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై అత్యధిక కాలం పదవిలోగల ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించిన నరేంద్ర మోదీ – గడచిన 12 ఏళ్లుగా గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తున్నారు. కోవిడ్–19 మహమ్మారి వల్ల ప్రపంచం సంక్షోభంలో పడినపుడు 2020 మార్చి నెలలో దేశవ్యాప్త దిగ్బంధం (లాక్ డౌన్) ప్రకటించారు. ఆ సమయంలో పేదలను ఆదుకోవడం కోసం ₹1.75 లక్షల కోట్ల విలువైన 'గరీబ్ కల్యాణ్' ప్రత్యేక ప్యాకేజీని ఆయన ప్రకటించారు. ఆ తర్వాత స్వగ్రామాలకు తిరిగి వస్తున్న వలస కార్మికులకు తగిన ఉపాధి, జీవనోపాధి అవకాశాల కల్పనలో భాగంగా ₹50,000 కోట్లతో 'గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్'ను ప్రకటించి, వివిధ పథకాలను అమలు చేశారు. పేదలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనపై ఆయన దూరదృష్టి వల్లనే ఇప్పుడు 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్–గ్రామీణ్' (వీబీ–జీ–రామ్–జీ) చట్టం 125 రోజుల డిమాండ్ ఆధారిత ఉపాధికి హామీ ఇస్తోంది. గ్రామీణ భారత స్వయం సమృద్ధి లక్ష్యంగా ఈ కొత్త చట్టం దిశానిర్దేశక ప్రణాళికగా ఉపయోగపడుతుంది.భారత గ్రామీణ ఉపాధి కల్పన విధానంలో కీలక మార్పును ఈ చట్టం ప్రతిబింబిస్తుంది. 'ఎంజీఎన్ రెగా'లోని లోటుపాట్లను ఈ చట్టం ఆధునిక,



## 'వికసిత భారత్-జీ-రామ్-జీ' కార్యక్రమం ముఖ్యాంశాలు...

- పాత చట్టంతో పోలిస్తే కొత్త చట్టంలో భాగంగా - ప్రతి ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ కుటుంబాలకు వేతన ఉపాధి హామీ 100 రోజుల నుంచి 125 రోజులకు పెరిగింది.
- జవాబుదారీతనం, మౌలిక సదుపాయాల కల్పన, ఆదాయ భద్రతకు భరోసా ఇస్తూ సమగ్ర శాసన సవరణల ద్వారా 'ఎంజీఎన్ రెగా' విధానాన్ని మార్పుచేశారు.
- కొత్త చట్టం ద్వారా చేపట్టే అన్ని పనులనూ గ్రామసభ పర్యవేక్షిస్తుంది. ఇందుకోసం పంచాయతీ అన్ని సంబంధిత పత్రాలను అందజేస్తుంది.
- నిర్దేశిత కాలపరిమితిలోగా పని కల్పిస్తారు... లేని పక్షంలో కార్మికులు నిరుద్యోగ భృతికి అర్హులవుతారు.
- వేతనాలను వారానికి ఒకసారి లేదా మస్టర్ రోల్ ముగిసిన 15 రోజుల్లోగా 'డీబీటీ' విధానంలో నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.
- కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోతే, కొత్త చట్టం నిబంధనల ప్రకారం ఆలస్య పరిహారం చెల్లించాల్సి ఉంటుంది.
- కొత్త గ్రామీణ ఉపాధి హామీ కార్డులు జారీ అయ్యేదాకా ప్రస్తుత ఇ-కేవైసీ ధ్రువీకృత 'ఎంజీఎన్ రెగా' ఉపాధి కార్డులు కూడా 'వికసిత భారత్-జీ-రామ్-జీ' ద్వారా చెల్లుబాటవుతాయి.
- ఇ-కేవైసీ ధ్రువీకరణ పూర్తికాలేదనే కారణంతో ఏ కార్మికుడికీ ఉపాధి నిరాకరించకూడదు.
- కొత్త చట్టంలో భాగంగా ఉపాధి కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ₹1,51,282 కోట్లకు పైగా వ్యయం చేస్తారు. ఇందులో కేంద్ర వాటాలో భాగంగా 2026-27 బడ్జెట్ లో ₹95,692 కోట్లు కేటాయించారు. బడ్జెట్ అంచనాల దశలో గ్రామీణ ఉపాధి కోసం మునుపెన్నడూ లేని రీతిలో ఇది భారీ కేటాయింపు.
- నీటిపారుదల, భూగర్భ అడ్డుకట్టలు, చెరువులు-బావుల పునరుద్ధరణ పనులు, నీరునిలిచే సామూహిక భూముల అభివృద్ధి సహా జలభద్రత, జల సంబంధిత పనులు చేపడతారు.
- విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారిశుధ్యం, పునరుత్పాదక ఇంధనం, సామాజిక సౌకర్యాల కల్పన తదితరాల్లో కీలక గ్రామీణ మౌలిక సదుపాయాల సంబంధిత పనులు చేపడతారు.
- జీవనోపాధి సంబంధిత మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా వ్యవసాయం, పశుసంపద, మత్స్య పరిశ్రమ, నైపుణ్యాభివృద్ధి, సంస్థల అభివృద్ధి రంగాల్లో పనులు కల్పిస్తారు. వీటిలో గ్రామీణ సంతలు, వారాంతపు విపణులు, ఆహార-వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, నర్సరీ సాగు-విస్తరణ, భవన నిర్మాణ సామగ్రి తయారీ వగైరాలు అంతర్భాగంగా ఉంటాయి.
- బయోమెట్రిక్ ప్రామాణీకరణ, జియో-రిఫరెన్సింగ్, ఉపగ్రహ చిత్రాలు, పనుల డిజిటల్ మ్యాపింగ్ ద్వారా పర్యవేక్షణ చేపడతారు. డిమాండ్, పనుల కొనసాగింపు, శ్రామిక శక్తి వినియోగం సహా పురోగతిపై ప్రత్యక్ష పర్యవేక్షణ కోసం డాష్ బోర్డ్ ఆధారిత వ్యవస్థగల మొబైల్ యాప్ ను వినియోగిస్తారు.



జవాబుదారీతనం గల, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించే విధానం ద్వారా సరిదిద్దుతుంది.ఒక పటిష్ట డిజిటల్ పాలన వ్యవస్థ అనుసంధానం ద్వారా గ్రామీణ భారతంలో హామీ సహిత ఉపాధిని 'వీబీ-జీ-రామ్-జీ' విస్తరిస్తుంది. దీంతోపాటు జాతీయ అభివృద్ధి ప్రాథమ్యాలను కార్యాచరణతో సమన్వయం చేస్తుంది. గ్రామీణ ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధి, గ్రామాల్లో స్వయంసమృద్ధికి ఇది వినూత్న రీతిలో తోడ్పడుతుంది. గ్రామీణ రూపాంతరీకరణలో పంచాయతీలను మూలస్తంభాలుగా నిలపడం ద్వారా బలమైన, సుసంపన్న, వికసిత గ్రామీణ భారత్ రూపకల్పనలో ఈ చట్టం ఓ కీలక మలుపుగా నిలుస్తుంది. వికసిత భారత్-2047 లక్ష్య సాధనలో భాగంగా, వికసిత గ్రామీణ భారత్ స్వప్న సాకారానికి ఈ కొత్త గ్రామీణ ఉపాధి హామీ పథకం సారథ్యం వహిస్తుంది.



# నైపుణ్య భారత్ దిశగా భారీ ముందంజ

**ప్రతి దేశానికీ తనదంటూ ఒక ప్రత్యేక సామర్థ్యం ఉంటుంది... దాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే యువశక్తి అవసరం. యువతరానికి ఎంత ఎక్కువగా సాధికారత లభిస్తే, దేశం అంత వేగంగా అభివృద్ధి సాధిస్తుంది. ఈ దృక్కోణంతోనే 2015 జూలై 15న నైపుణ్య భారత్ కార్యక్రమం (స్కిల్ ఇండియా మిషన్) ద్వారా ప్రభుత్వం బలమైన పునాది వేసింది. క్షేత్రస్థాయిలో యువతకు గణనీయంగా సాధికారత కల్పించిన ఈ మిషన్ 11 ఏళ్లుగా దేశమంతటా లక్షలాది మంది యువతను నిపుణులుగా తీర్చిదిద్దుతూ పరిణామాత్మక కార్యక్రమంగా రూపుదాల్చింది.**

నిత్యాదేవి నిహోటియా– త్రిపుర రాష్ట్రంలో ఓ మారుమూల గిరిజన గ్రామీణ మహిళ. నైపుణ్య భారత్ కార్యక్రమంలో భాగంగా రబ్బరు తోటల పెంపకంలో శిక్షణ పొంది నర్సరీ ప్రారంభించిన ఈమె, ఇప్పుడు నెలకు ₹4,000 దాకా లాభం కళ్లజూస్తున్నారు. సరైన సమయంలో.. సరైన సమాచార సౌలభ్యంతో అనేక సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఆమె విశ్వసిస్తారు. పూనమ్, కోమల్ అనే ఇద్దరు అక్కచెల్లెళ్ల ఉదంతం కూడా ఇలాంటిదే. వారి ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదంటే– మధ్యలోనే తమ చదువు ఆపేయాల్సి వచ్చింది. అటువంటి క్లిష్ట పరిస్థితులలో నైపుణ్య భారత్ కార్యక్రమం వారికి వెలుగు బాట చూపింది. దాని ద్వారా అక్కచెల్లెళ్లిద్దరూ నైపుణ్య శిక్షణ పొంది ఇప్పుడొక టెక్స్ టైల్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటున్నారు. కుటుంబ పోషకులుగా నిలవడమే కాకుండా ఆర్థిక స్వాతంత్ర్యం ఆకాంక్షించే మహిళలకు నైపుణ్య శిక్షణ పొందడం ద్వారా ఆదర్శంగా నిలిచారు. ఈ ముగ్గురు మహిళల మాదిరిగానే అనేక మంది నైపుణ్య భారత్ పథకంలో భాగంగా వివిధ అంశాల్లో శిక్షణ పొంది, తమ కలలకు కొత్త రెక్కలు తొడిగారు.

కేంద్ర నైపుణ్యాభివృద్ధి–వ్యవస్థాపన మంత్రిత్వ శాఖ 2015 జూలై 15న 'స్కిల్ ఇండియా మిషన్'కు శ్రీకారం చుట్టింది. భారత యువత తమ వృత్తిగత నైపుణ్యం మెరుగు పరచుకోవడంలో ఈ కార్యక్రమం అద్భుత వేదికగా మారింది. దేశవ్యాప్తంగా యువతకు వృత్తి శిక్షణ సహా సంబంధిత నైపుణ్య కల్పనే దీని లక్ష్యం. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం యువతరానికి ఉపాధి కల్పనలో కీలక మలుపుగా నిలిచింది. పారిశ్రామిక అవసరాలకు తగిన నైపుణ్య శిక్షణతో లక్షలాది మంది



నిత్యాదేవి నిహోటియా



పూనమ్, కోమల్

యువతను అనుసంధానించడం ద్వారా వారికి సాధికారత సిద్ధించడంలో తోడ్పడింది. శిక్షణతో వారి మెరుగైన జీవనోపాధికి బాటలు పడ్డాయి.

ఈ కార్యక్రమంలో భాగంగా అందుబాటులోకి తెచ్చిన నైపుణ్యాభివృద్ధి కోర్సులు మహిళలకు విశేషంగా ఉపయోగపడుతూ, జీవనోపాధి

## ఈ మిషన్ ద్వారా అమలు చేసిన పథకాలివే:

- ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై)
- జన్ శిక్షణ సంస్థాన్ (జేఎస్ఎస్)
- నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్ఏపీఎస్)
- పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లలో క్రాఫ్ట్స్ మెన్ ట్రైనింగ్ స్కీమ్ (సీటీఎస్)

## ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై)

**1.64** కోట్ల మంది అభ్యర్థులు 2026 మార్చి నాటికి ఈ పథకం కింద 35కు పైగా రంగాల్లో శిక్షణ పొందారు.

- నిర్మాణం, టెలికమ్యూనికేషన్స్, ఆరోగ్య సంరక్షణ రంగాలు సహా కెరీర్-విద్యా సలహాదారు ఉద్యోగాల కోసం 3.15 లక్షల మందికి పైగా అభ్యర్థులు శిక్షణ పొందారు.
- ప్రస్తుతం పీఎంకేవీవై 4.0 ద్వారా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.
- పీఎంకేవీవై 4.0 ద్వారా 2026 మార్చి 31 నాటికి 36 రాష్ట్రాల్లోని, 737 జిల్లాల్లో 27.24 లక్షల మంది అభ్యర్థులు 38 రంగాల్లో శిక్షణ పొందారు.

## జన శిక్షణ సంస్థాన్ (జేఎస్ఎస్)

- దేశవ్యాప్తంగా ప్రస్తుతం 294 జన శిక్షణ సంస్థాన్‌లు నడుస్తున్నాయి.

**36,48,69** మంది లబ్ధిదారులు 2018 నుంచి 2026 మార్చి 31దాకా దీని ద్వారా శిక్షణ పొందారు.

- స్థానిక అవసరాలకు తగిన కోర్సులలో ఈ కార్యక్రమం కింద శిక్షణ ఇస్తారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, హస్తకళలు, ఆహార తయారీ, ఆరోగ్య సంరక్షణ సంబంధిత సేవల్లో అభ్యర్థులు శిక్షణ పొందుతారు.
- దేశవ్యాప్తంగా 2026 మార్చి 31 నాటికి 26,720 మంది గిరిజన లబ్ధిదారులు నమోదు చేసుకోగా, 26,519 మంది శిక్షణ పొందారు.

“

**మన యువతరాన్ని సాధికారతగల నిపుణులుగా తీర్చిదిద్దాలనే సంకల్పాన్ని స్కిల్ ఇండియా కార్యక్రమం మరింత బలోపేతం చేస్తోంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*



## నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్ఏపీఎస్)

- ఈ పథకం 2016 ఆగస్టులో ప్రారంభమై, ప్రస్తుతం ‘ఎన్ఏపీఎస్ 2.0 (రెండో దశ)’గా అమలవుతోంది.
- ఈ పథకం పరిధిలోని పోర్టల్ ద్వారా శిక్షణార్థి భృతి (స్టైపెండ్)లో 25 శాతాన్ని (నెలకు గరిష్టంగా ₹1,500) వారి బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం నేరుగా జమ చేస్తుంది.
- దీనికింద 2016 నుంచి 2026 మార్చి 31 దాకా ఆటోమోటివ్, ఐటీ-ఐటీఈఎస్, ఎలక్ట్రానిక్స్, రిటైల్, తయారీ తదితర రంగాల్లో 54.41 లక్షల మందికి పైగా శిక్షణార్థులు నియమితులయ్యారు.
- గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో సుమారు 12.35 లక్షల మంది నియమితులు కాగా, అదే వ్యవధిలో 6.42 లక్షల మంది పని ప్రదేశంలో (ఆన్ ది జాబ్) శిక్షణను పూర్తి చేసుకున్నారు.

## క్రాఫ్ట్స్ మెన్ ట్రైనింగ్ స్కీమ్ (సీటీఎస్)

- ‘సీటీఎస్’ కింద దేశవ్యాప్తంగా 14,688 (ప్రభుత్వ-3,345; ప్రైవేట్-11,343) ‘ఐటీఐ’ల ద్వారా 169 కోర్సులలో శిక్షణ ఇస్తున్నారు.
- ఈ నేపథ్యంలో 2026 మార్చి నాటికి 14 కొత్త కోర్సులను రూపొందించగా, గడచిన మూడేళ్లలో అప్పటికేగల 22 కోర్సులను సవరించారు.
- ‘ఐటీఐ’లలో చేరేవారి సంఖ్య 2022-23లో 12.51 లక్షలు కాగా, 2025-26లో 14.70 లక్షలకు పెరిగింది.

పొందగలిగేలా వారికి శిక్షణనిచ్చాయి. ఈ స్వల్పకాలిక శిక్షణ వారి జీవితాల్లో వినూత్న మార్పులు తెచ్చింది. అప్పటిదాకా అతి సామాన్యులైన వీరు, నేడు తమకంటూ ప్రత్యేక గుర్తింపుతో వాస్తవ జీవిత ధీర వనితలుగా నిలిచారంటే అతిశయోక్తి కాబోదు.

డిజిటల్ ఇండియా కార్యక్రమానికి 11 ఏళ్లు

# సాంకేతికత చోదిత రూపాంతరీకరణల నవ శకం



**సాంకేతిక పరిజ్ఞానం నేడు ప్రతి పౌరుడి జీవితంలో అంతర్భాగమైంది. సామాజిక సాధికారత, విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రవాణా, ఇతరత్రా సదుపాయాల వంటి ఏ రంగంలోనైనా గత దశాబ్దంలో దేశవ్యాప్తంగా అన్ని స్థాయిలకూ డిజిటలీకరణ విస్తరించింది. ఈ రూపాంతరీకరణ వెనుక అందరికీ సాంకేతికత సౌలభ్యం, పౌరులకు సాధికారత కల్పన దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికత ఉంది. కాబట్టే, 2015 జూలై 1న ప్రారంభమైన డిజిటల్ ఇండియా కార్యక్రమం జనజీవన సౌలభ్యానికి మాత్రమేగాక డిజిటల్ ఆర్థిక వ్యవస్థ సత్వర వృద్ధికీ దోహదం చేసింది. ఈ కార్యక్రమ 11వ వార్షికోత్సవం సందర్భంగా దాని పురోగమనాన్ని, విజయాలను ఓసారి పరిశీలిద్దాం.**

దేశంలో డిజిటల్ సార్వజనీనత పరికరాలు, సమాచారానికి పరిమితం కాలేదు. సామర్థ్య వికాసానికి, అవకాశాల సృష్టి సహా ప్రతి గ్రామ-పట్టణాభివృద్ధి విస్తరణకు అదొక వారధిగా మారింది. డిజిటల్ ఇండియా కార్యక్రమం మొదలైనప్పటి నుంచి నైపుణ్యాభివృద్ధి, వేదికలు, అంకుర సంస్థలతో అనుసంధానం ద్వారా దేశంలో సార్వజనీన డిజిటల్ వ్యవస్థ రూపుదిద్దుకుంది. డిజిటల్ ఇండియా, డిజిటల్ పాలనను బలోపేతం చేస్తూ జీవన సౌలభ్యాన్ని మెరుగు పరచడమేగాక వాణిజ్య సౌలభ్యం కూడా కల్పించింది. దేశాన్ని డిజిటల్ సాధికార సమాజంగా, విజ్ఞానార్థిక వ్యవస్థగా మార్చాలనే దార్శనికతతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇది ఇప్పటికే అనేక విజయాలు సాధించడంతో ఆర్థిక వ్యవస్థ డిజిటలీకరణలో భారత్ నేడు ప్రపంచంలో మూడో స్థానంలో నిలిచింది. ఇందుకు ప్రధానంగా దోహదం చేసింది పటిష్ట డిజిటల్ మౌలిక సదుపాయాలే.

ఈ సదుపాయాలతో దేశం మాత్రమేగాక యావత్ ప్రపంచం జన్ ధన్, ఆధార్, మొబైల్ త్రయానికి సాక్ష్యంగా నిలుస్తోంది. బ్యాంకింగ్ వ్యవస్థను వినూత్న స్థాయికి చేర్చడం ద్వారా ప్రభుత్వ ఖజానాలో ₹4 లక్షల కోట్లకు పైగా అవినీతిని అరికట్టడంలోనూ 'డిజిటల్ ఇండియా' విజయం సాధించింది.

అదేవిధంగా, ప్రపంచవ్యాప్త ప్రత్యక్ష డిజిటల్ చెల్లింపులలో భారత

> **"భారత సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలు నేడు ప్రపంచవ్యాప్త చర్చనీయాంశంగా మారాయి. మనమిప్పుడు భావితరం డిజిటల్ మౌలిక సదుపాయాల వైపు సాగుతున్నాం. ఆ మేరకు డిజిటల్ చెల్లింపులను యూపీఐ మలి దశకు చేర్చింది. తద్వారా ప్రత్యక్ష డిజిటల్ చెల్లింపు లావాదేవీలను వేగంగా పూర్తి చేయడంలో భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరింది.**
>
> నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ (యూపీఐ) వాటా ప్రస్తుతం 49 శాతానికి చేరగా, ఈ విధానాన్ని ఇప్పుడు 9 దేశాలు అనుసరిస్తున్నాయి. 'సార్వత్రిక సేవా కేంద్రాలు' (సీఎస్‌సీ) లేదా డిజిటల్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ వంటి పరిణామాత్మకత ఉపాధితోపాటు పెట్టుబడులకు కొత్త అవకాశాలను ఇది సృష్టించింది. భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థ నిరంతరం విస్తరిస్తుండగా, 2029-30కల్లా జాతీయ ఆదాయంలో ఐదో వంతుకు సమాన వాటాను సమకూర్చగలదని అంచనా.

# డిజిటల్ ఇండియాతో జీవన సౌలభ్యం

## సామాజిక సాధికారత




**11+** కోట్ల మందికి పైగా 'ఉమంగ్' యాప్ కింద నమోదయ్యారు. ఈ వేదిక ద్వారా పౌరులకు సుమారు 2,400 రకాల ప్రభుత్వ సేవలు లభిస్తున్నాయి.

- 'మైగవ్' (MyGov) వెబ్ సైట్ లో 6 కోట్ల మందికి పైగా వినియోగదారులున్నారు.
- అలాగే, 'మైభారత్' పోర్టల్ తో 2 కోట్ల మందికి పైగా యువతరం సహా సంస్థలు అనుసంధానితం అయ్యాయి. దేశవ్యాప్తంగా 783 జిల్లాల్లో 'మైభారత్' కేంద్రాలు ఏర్పాటవుతాయి.
- దేశంలో 7.22 లక్షల కిలోమీటర్ల మేర ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వేయగా, 'భారత్ నెట్' పథకం కింద ఇంటర్నెట్ అనుసంధానం బలోపేతమైంది.
- 'భారత్ నెట్' కార్యక్రమం కింద ఆప్టికల్ ఫైబర్ ద్వారా 2 లక్షలకు పైగా పంచాయతీలు అనుసంధానితం అయ్యాయి.

## డిజిటల్ మౌలిక సదుపాయాలు




**70+** కోట్ల మందికి పైగా డిజిలాకర్ వినియోగదారులు 950 కోట్ల డిజిటల్ పత్రాలను భద్రపరచుకున్నారు.

- 'మేరీ పెహచాన్' వెబ్ సైట్ లో 16,000కు పైగా సేవలను ఏకీకృతం చేసిన నేపథ్యంలో వినియోగదారుల సంఖ్య 74.4 కోట్లు దాటింది. ఒక్క ఈ వేదిక పైనే 'సింగిల్ సైన్-ఆన్' ద్వారా అనేకానేక ప్రభుత్వ సేవలను పొందవచ్చు.
- దేశవ్యాప్తంగా 5 లక్షలకు పైగా 'సీఎస్‌సీ'లు పని చేస్తున్నాయి, ఇవి సహాయక డిజిటల్ విధానం కింద 800కు పైగా సేవలను అందిస్తున్నాయి.
- ఇక 90 శాతానికి పైగా ఫైళ్లు ఇ-ఆఫీస్ విధానంలోకి మారడంతో ప్రభుత్వ శాఖలలో కాగిత రహిత కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి.

## ఆర్థిక సార్వజనీనత




**188+** కోట్లకు పైగా ఇ-వే బిల్లులు జారీ కాగా, రవాణా రంగంలో ఏకీకృత ఎలక్ట్రానిక్ పత్రంగా ఇవి ఉపయోగపడుతున్నాయి. బహుళ రాష్ట్ర-స్థాయి అనుమతుల ఇబ్బందిని ఇవి తప్పిస్తాయి.

- దేశంలోని 38 విమానాశ్రయాలలో 'డిజియాత్ర'ను 10 కోట్ల దఫాలకు పైగా ఉపయోగించారు.
- జన్ ధన్-ఆధార్-మొబైల్ త్రయంతో ప్రత్యక్ష లబ్ధి బదిలీ (డీబీటీ) ద్వారా ₹51 లక్షల కోట్లకు పైగా నగదు లబ్ధిదారుల ఖాతాలలో జమ అయింది.
- దేశంలో 58 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరిచారు.
- అలాగే, 2014లో 61 కోట్లుగా ఉన్న ఆధార్ జారీ, ఇప్పుడు 144 కోట్లకు పెరగడంతో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ గుర్తింపు వ్యవస్థగా రూపొందింది.
- ప్రపంచంలోని 9 దేశాలు భారత 'యూపీఐ'ని అనుసరిస్తున్నాయి.
- ఈ మేరకు సింగపూర్, యూఏఈ, ఫ్రాన్స్, మారిషస్, నేపాల్, భూటాన్, ఖతార్, శ్రీలంక సహా 'యూపీఐ'ని ఇప్పుడు కంబోడియా కూడా అమలు చేస్తోంది.
- ప్రపంచవ్యాప్త ప్రత్యక్ష చెల్లింపులలో 49 శాతం భారత 'యూపీఐ' ద్వారానే సాగుతున్నాయి.
- దేశంలోని మొత్తం రిటైల్ డిజిటల్ లావాదేవీలలో 81 శాతానికి పైగా యూపీఐ ద్వారానే నిర్వహిస్తున్నారు.
- మొత్తం మీద 64 కోట్ల మందికి పైగా ప్రజలు, వ్యాపారులు 'యూపీఐ' వేదికను ఉపయోగిస్తున్నారు.

## రవాణా, ఇతర సదుపాయాలు

**₹16+** లక్షల కోట్లకు పైగా విలువైన 352 ప్రాజెక్టుల అంచనా వ్యయంపై 'పీఎం గతిశక్తి' ప్లాట్ ఫామ్ ద్వారా మదింపు పూర్తయింది.

- దేశంలో 12 కోట్లకు పైగా ఫాస్టాగ్ లు జారీ కాగా, వాహనాలు ఇప్పుడు టోల్ ప్లాజాల వద్ద కేవలం కొన్ని సెకన్ల పాటు మాత్రమే ఆగుతున్నాయి. దీంతో ఇంధన ఖర్చులు తగ్గడం సహా పర్యావరణ ప్రయోజనం ఒనగూడుతోంది.
- 'యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్ ఫేస్ ప్లాట్ ఫామ్' (ULIP) ఒక డిజిటల్ వేదిక. ఇది ఇతరత్రా సదుపాయాలకు సంబంధించిన మంత్రిత్వ శాఖలు, విభాగాల నుంచి సమాచారాన్ని ఒకే వేదికపైకి తెస్తుంది.



## ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం

- ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగంగా 90 కోట్లకు పైగా 'ఏబీహెచ్ఏ' ఖాతాలు సృష్టించిన నేపథ్యంలో 14 అంకెల డిజిటల్ ఆరోగ్య గుర్తింపు సంఖ్య స్వీకరణలో కొత్త రికార్డు నమోదైంది.
- 'ఇ-సంజీవని' ద్వారా 45 కోట్లకు పైగా ఆన్ లైన్ కన్సల్టేషన్లు నిర్వహించారు.
- దేశవ్యాప్తంగా 8.9 కోట్ల మంది లబ్ధిదారులు, 14 లక్షలకు పైగా అంగన్ వాడీలు 'పోషణ్ ట్రాకర్'తో అనుసంధానమయ్యాయి.
- కోవిడ్-19 సమయంలో టీకా కార్యక్రమం, కాంటాక్ట్ ట్రేసింగ్ లో 'ఆరోగ్య సేతు' యాప్ కీలక పాత్ర పోషించింది.





## రైతులు, గ్రామీణ రంగం

# ₹4.27+

**లక్షల కోట్లకు పైగా నిధులను పీఎం-కిసాన్ పథకంలో భాగంగా పంపిణీ చేశారు. ఇది ఓటీపీ/ఆధార్ ఆధారిత ఇ-కేవైసీ, బయోమెట్రిక్ ప్రామాణీకరణ సహిత రైతు-కేంద్రక డిజిటల్ మౌలిక సదుపాయాలను ఉపయోగిస్తుంది.**

- ఈశాన్య రాష్ట్రాల రైతులకు 'ఎం4అగ్రి' (m4Agri) ద్వారా వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుపై సలహాలు, సూచనలు అందజేస్తున్నారు.
- దేశంలోని 97 శాతానికి పైగా వైశాల్యంలో భూ రికార్డు మ్యాప్ ల డిజిటలీకరణ పూర్తి కాగా, 19 రాష్ట్రాల ప్రజలు నేడు ఇంటి నుంచే డిజిటల్ ధ్రువీకరణ సంతకంతో, చట్టబద్ధంగా చెల్లుబాటయ్యే భూ రికార్డులను డౌన్ లోడ్ చేసుకునే సౌలభ్యం కలిగి ఉంది.
- దేశవ్యాప్తంగా 36 కోట్లకు పైగా భూ కమతాలకు 14 అంకెలతో కూడిన ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించారు. ఈ సంకేత సంఖ్య జారీ వల్ల బినామీ లావాదేవీలను సమర్థంగా అరికట్టవచ్చు.

# 9+

**కోట్ల మందికి పైగా రైతులకు గుర్తింపు కార్డులు జారీ అయ్యాయి.**



## విద్య, నైపుణ్య కల్పన

**1.5** **కోట్ల మందికి పైగా వినియోగదారులు 'ఐగాట్ కర్మయోగి' (iGOT Karmayogi Platform) వేదిక ద్వారా 4,000కు పైగా డిజిటల్ కోర్సులలో శిక్షణ పొందుతున్నారు.**

# 566+

**కోట్లకు పైగా అభ్యసన కార్యక్రమాలను 'దీక్ష' వేదిక ద్వారా నిర్వహించగా, 2 కోట్ల మంది సద్వినియోగం చేసుకున్నారు.**

- డిజిటల్ ఇండియా 'భాషిణి'తో అనుసంధానితమైన 800కు పైగా ప్రభుత్వ వెబ్ సైట్ ల ద్వారా నిత్యం 1.5 కోట్లకు పైగా ఏఐ ఆధారిత పనులు పూర్తవుతున్నాయి.
- 'ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్' కార్యక్రమం ద్వారా 16 లక్షల మందికి పైగా లబ్ధి పొందగా, వీరిలో 85 శాతం దేశంలోని 2, 3 అంచెల నగరాలకు చెందినవారు కావడం గమనార్హం.
- ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ కింద దేశంలోని 6 కోట్ల కుటుంబాల్లో ఇంటికొకరు వంతున శిక్షణనిచ్చే లక్ష్యానికి మించి, 6.39 కోట్ల మంది గ్రామీణ పౌరులు శిక్షణ పొందారు.
- ఇ-కౌన్సెలింగ్, ఇ-గ్రంథాలయ, నేషనల్ అకడమిక్ డిపాజిటరీ వంటి కార్యక్రమాలు కూడా వివిధ ప్రక్రియలను క్రమబద్ధీకరిస్తున్నాయి.

## వ్యవస్థాపన, తయారీ రంగం

- భారత్ నేడు 2.2 లక్షలకు పైగా అంకుర సంస్థలతో ప్రపంచంలో మూడో అతిపెద్ద అంకురావరణ వ్యవస్థగా రూపొందింది. తద్వారా ఆధునిక సాంకేతికత జనజీవన సౌలభ్యం కల్పిస్తోంది
- 'స్టార్టప్ ఇండియా హబ్' డిజిటల్ వేదిక దేశంలోని వర్ధమాన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, మార్గదర్శకులు, ఇంక్యుబేటర్లు, ప్రభుత్వ సంస్థలను ఒకే వేదికపైకి తెస్తూ ఆవిష్కరణలను, వ్యాపార వృద్ధిని ప్రోత్సహిస్తోంది.

## ఆధునిక సాంకేతికతలు

దేశవ్యాప్తంగా రూపొందుతున్న ఆధునిక సాంకేతికతల విస్తరణలో 'నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఇండియాఏఐ), 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' (ఐఓటీ) వంటి డిజిటల్ వేదికలు ఎంతగానో దోహదం చేస్తున్నాయి.



## కొనుగోళ్లు, వాణిజ్యం-పన్నులు

- కేంద్రీయ పరోక్ష పన్నులు-కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) పరిధిలోని 'ఐసిఇగేట్' (ICEGATE) పోర్టల్ ను మోటారు వాహన సంబంధిత వ్యవస్థ 'యూలిప్', 'జీఎస్ఎఫ్' లతో అనుసంధానించడంతో ఒక ప్రత్యక్ష సమాచార ఆదానప్రదాన నెట్ వర్క్ అందుబాటులోకి వచ్చింది. తద్వారా సరిహద్దు అనుమతులు, సరకు రవాణా కార్యకలాపాల పరిశీలన వేగం పుంజుకున్నాయి.

# 18+

**లక్షల కోట్లకు పైగా విక్రయ లావాదేవీలు 'జీఈఎం' వేదిక ప్రారంభం నుంచి 2026 ఏప్రిల్ వరకు నమోదయ్యాయి.**



**పీఎమ్ వికసిత భారత్ రోజ్‌గార్ యోజన**

# నవ భారత శ్రామిక శక్తికి సాధికారత కల్పన




***కార్మిక విపణి బలోపేతం లక్ష్యంగా 'ప్రధానమంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన'ను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా ఉద్యోగ కల్పనలో ఈ పథకం ఓ నూతన అధ్యాయాన్ని లిఖిస్తోంది. అర్హులైన యువత అధికారిక ఉద్యోగం పొందిన తక్షణమే ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం దీని ప్రత్యేకతలలో ఒకటి. రెండేళ్లలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల కల్పన ధ్యేయంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా 2026 ఫిబ్రవరి నాటికి సుమారు 56 లక్షల మంది ఉద్యోగులు నమోదయ్యారు...***

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్యోగ కల్పనను ఒక 'సంక్షేమ కార్యక్రమం'గా కాకుండా సాధికారత కల్పన సాధనంగా పరిగణిస్తారు. 'వికసిత భారత్-2047' స్వప్న సాకారంలో ఈ దృక్పథమే ప్రధాన చోదకంగా నిలుస్తుంది. తదనుగుణంగా 'ప్రధానమంత్రి వికసిత భారత్ రోజ్గార్ యోజన' ప్రారంభమైంది. దీనిలో భాగంగా 2026 ఫిబ్రవరి నాటికి మొత్తం 55.9 లక్షల మంది కొత్త ఉద్యోగులు సహా 1.14 కోట్ల మంది తిరిగి ఉద్యోగాల్లో చేరినవారు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ పథకం నిబంధనల ప్రకారం 'యూనివర్సల్ అకౌంట్ నంబర్' (యూఏఎన్) పొందిన ఉద్యోగులకు ₹15,000 దాకా నగదు ప్రోత్సాహకం లభిస్తుంది. ఈ మొత్తాన్ని 6 నెలల వ్యవధిలో 2 విడతలుగా చెల్లిస్తారు. అలాగే, ఏ సంస్థలోనైనా కొత్త ఉద్యోగి కనీసం 6 నెలలపాటు కొనసాగితే, యాజమాన్యానికి కూడా ప్రభుత్వం ₹3,000 దాకా ప్రోత్సాహకం అందజేస్తుంది.

కేంద్ర మంత్రిమండలి 2025 జూలై 1న ₹99,446 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో 'ఉపాధి-అనుసంధాన ప్రోత్సాహక పథకా'నికి ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా రెండేళ్లలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల కల్పన దిశగా ప్రోత్సాహకం ఇవ్వడమే దీని లక్ష్యం. ఈ మేరకు 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య కాలంలో కల్పించే ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. దీనికింద ₹1 లక్ష వరకూ ఆర్జించే ఉద్యోగులు లబ్ధి పొందవచ్చు. కొత్త ఉద్యోగాల కల్పనతో యువత భవిష్యత్తుకు రక్షణ లభించడమే కాకుండా 'స్వయంసమృద్ధ భారత్' పునాది బలోపేతమవుతుంది. కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్ లో 'ఉపాధి-నైపుణ్యాభివృద్ధి కోసం ప్రధానమంత్రి ప్యాకేజీ' కింద ఈ ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించింది. ఉద్యోగులకు మద్దతు సహా కొత్తగా నియమితులైన వారి ఉత్పాదకత పెంపులో యాజమాన్యాలకు ఇది తోడ్పాటునిస్తుంది.

> **ప్రతి భారతీయుడూ ఇవాళ ఓ గొప్ప సంకల్పంతో ముందడుగు వేస్తున్నాడు... ఇదే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతావనికి రూపుదిద్దే మహా యజ్ఞం. ఈ లక్ష్య సాధన దిశగా దేశం వివిధ రంగాలలో పెట్టుబడులు పెడుతుండగా, వాటి ద్వారా యువతరానికి లక్షలాది ఉద్యోగ అవకాశాలు అందివస్తున్నాయి.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*



ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

**సూరత్, డామన్ లలో రూ. 23,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన**

# ఆధునిక అనుసంధానత, అభివృద్ధిలో నూతన అధ్యాయం

***సూరత్ (గుజరాత్), డామన్, లక్షద్వీప్ లలో ప్రాంతీయ అభివృద్ధి, మెరుగైన రవాణా అనుసంధానతను మెరుగుపరచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ దిశగా, జూన్ 5న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సుమారు రూ. 23,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు రోడ్లు, విమానాశ్రయాలు, ఆసుపత్రులు, ఇంధన రంగం, పారిశ్రామిక అభివృద్ధి వంటి కీలక విభాగాలకు సంబంధించినవి ఉన్నాయి. వీటి ద్వారా ప్రాంతీయ మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కావడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. అదే సమయంలో, దేశాన్ని మరింత స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఇవి అదనపు వేగాన్ని అందించనున్నాయి.***

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'వికసిత భారత్' లక్ష్య సాధన దిశగా దేశ ప్రయాణంలో ప్రతిరోజూ సరికొత్త అధ్యాయాలు జతవుతున్నాయి. దేశంలోని ఏ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతం కూడా అభివృద్ధిలో వెనుకబడిపోకుండా ఉండేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందేలా ఆయన కృషి చేస్తున్నారు. ఈ నిరంతర ప్రయత్నాల్లో భాగంగా, జూన్ 5న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూరత్ (గుజరాత్), కేంద్ర పాలిత ప్రాంతమైన డామన్, లక్షద్వీప్ ప్రాంతాల్లో పర్యటించారు.ఈ పర్యటనలో ప్రజాసౌకర్యాలను మెరుగు పరిచేందుకు ఉద్దేశించిన పలు ప్రాజెక్టులను ప్రారంభించారు, మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశారు. ఇప్పటికే పూర్తయి ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రజల

"

ఈ దశాబ్దం ప్రపంచానికి విపత్తుల దశాబ్దంగా మారుతోంది. మొదట కరోనా మహమ్మారి వంటి పెద్ద సంక్షోభం వచ్చింది. ఆ తర్వాత ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో యుద్ధాలు జరిగాయి. ఇప్పుడు తీవ్రమైన ఇంధన సంక్షోభం ప్రపంచాన్ని కుదిపేస్తోంది. ఈ పరిణామాలన్నీ ప్రపంచవ్యాప్తంగా అస్తవ్యస్త పరిస్థితులను సృష్టించాయి. అయితే, 140 కోట్ల మంది భారతీయుల సమష్టి కృషి వల్ల మన దేశం ఇలాంటి ప్రతి సంక్షోభాన్ని ధైర్యంగా ఎదుర్కొంటుండటం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది.

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

### సూరత్ నుండి దేశానికి అంకితం చేసిన అభివృద్ధి ప్రాజెక్టులు:

- ప్రారంభోత్సవం: వడోదర-ముంబై ఎక్స్ ప్రెస్ వే 8-లేన్ల నియంత్రిత రవాణా సదుపాయం కలిగిన ఈ ఎక్స్ ప్రెస్ వేలోని కీలకమైన విభాగాలను దేశానికి అంకితం చేశారు.
- సూరత్‌లో 220 పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈఎస్ఐసీ ఆసుపత్రి.
- పవర్ ట్రాన్స్ మిషన్ నెట్ వర్క్ విస్తరణ ప్రాజెక్టు.
- కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్.
- సరిగమ్ జీఐడీసీ (గుజరాత్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ) లో అత్యాధునిక వ్యర్థాల నిర్మూలన కేంద్రం.
- శంకుస్థాపన: గిరిజన ప్రాంతాలకు రవాణా సౌకర్యాలను మెరుగు పరచడంతోపాటు, 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ'కి అనుసంధానతను పెంచేందుకు జాతీయ రహదారి-56లోని కీలక భాగాలను నాలుగు వరుసల రహదారిగా విస్తరించడం.



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని హజీరాలో ఉన్న 'లార్సెన్ అండ్ టూబ్రో' సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ఆ సంస్థ అభివృద్ధి చేస్తున్న సరికొత్త ఆవిష్కరణలను ఆయన పరిశీలించారు.

జీవన ప్రమాణాలను పెంచితే, శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు భవిష్యత్తు ప్రగతికి బాటలు వేయనున్నాయి. ఇందులో భాగంగా సూరత్‌లో ₹18,800 కోట్లు, డామన్ లో ₹2,970 కోట్లు, లక్షద్వీప్ లో ₹885 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించడం, శంకుస్థాపన చేయడం జరిగింది.

భారతదేశ ఇంధన స్వయంసమృద్ధిలో గుజరాత్ అందిస్తున్న సహకారాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూరత్ లో జరిగిన ఒక కార్యక్రమంలో కొనియాడారు. దేశవ్యాప్తంగా ఉన్న 250 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో, కేవలం గుజరాత్ నుంచే ఐదో వంతు (50 గిగావాట్లు) ఉత్పత్తి అవుతోందని ప్రధాని గుర్తు చేశారు. అంతేకాకుండా, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా వంటి సరికొత్త రంగాలలో కూడా గుజరాత్ ముందంజలో ఉండబోతోందని చెప్పారు. గడిచిన 12 ఏళ్లలో సౌరశక్తి, ఇథనాల్ బ్లెండింగ్, రైల్వే విద్యుదీకరణ, అణుశక్తి, ట్రాన్స్ మిషన్ నెట్ వర్క్ లు, గ్యాస్ పైప్ లైన్లు, రేవుల (పోర్టుల) నిల్వ సామర్థ్యాలు వంటి రంగాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన సంక్షోభాలు, ఇంధన రంగంలో స్వయంసమృద్ధి సాధించడం ఎంత ముఖ్యమనే విషయాన్ని మరోసారి గుర్తుచేశాయని అన్నారు.

హజీరా పర్యటనను గుర్తుచేసుకుంటూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ ప్రాంతాన్ని కేవలం ఒక పారిశ్రామిక ప్రాంతంగానే కాకుండా ఇంధనం, ఉక్కు, రక్షణ రంగ ఉత్పత్తులు, అంతర్జాతీయ సముద్ర వాణిజ్యంతో కూడిన ఒక అద్భుతమైన వ్యవస్థగా అభివర్ణించారు. ఈ పారిశ్రామిక-సముద్ర వాణిజ్య కేంద్రాన్ని 'ఆత్మనిర్భర్ భారత్' ఉద్యమానికి ఒక సజీవ సాక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. దేశంలో స్వయంసమృద్ధి ప్రచారాన్ని ఎగతాళి చేసే కొందరు నిరాశావాదులపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. దేశాన్ని మరింత స్వయంసమృద్ధి వైపు నడిపించడానికి ఆధునిక రవాణా, అనుసంధానతపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు ప్రధానమంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

### లక్షద్వీప్ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఊతం

- **శంకుస్థాపనలు:** లక్షద్వీప్‌లో సుమారు ₹885 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.
- రేవుల (పోర్టుల) అభివృద్ధి: కల్పేని, కద్మత్ అనే రెండు దీవుల తూర్పు, పశ్చిమ వైపులా ఓడరేవుల సౌకర్యాల అభివృద్ధి.
- వివిధ అవసరాలకు ఉపయోగపడే బహుళార్థసాధక జెట్టీల నిర్మాణం ద్వారా.. సుమారు 300 మీటర్ల పొడవు ఉండే భారీ పర్యాటక నౌకలు, క్రూయిజ్ షిప్ లు కూడా ఏడాది పొడవునా రాకపోకలు సాగించేందుకు వీలు కలుగుతుంది.
- చేపల నిర్వహణ, ఇంధన పంపిణీ, ఐస్ సరఫరా, పడవల మరమ్మతుల కోసం అన్ని వసతులతో కూడిన సమీకృత కేంద్రాల ఏర్పాటు.
- ఈ నిర్ణయం సముద్ర రవాణా అనుసంధానతను బలోపేతం చేస్తుంది. స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి అండగా నిలవడమే కాకుండా, పర్యాటకరంగాన్ని బలోపేతం చేస్తుంది. ఫలితంగా ఈ దీవుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది.





## డామన్‌కు అభివృద్ధి కానుకలు

- ప్రారంభోత్సవాలు: నమో విమానాశ్రయంలో నూతన టెర్మినల్ భవనం, నమో హాస్పిటల్
- శంకుస్థాపనలు: ఐకానిక్ బ్రిడ్జ్, డామన్ కన్వెన్షన్ సెంటర్, ఎన్ఐఎఫ్‌టీ కేంపస్



## ప్రథమ ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవం

జూన్ 4న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రథమ 'ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్'ను ప్రారంభించారు. ఇది ప్రపంచ క్రీడా వారసత్వంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిపోతుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. "ఈ రోజు అహ్మదాబాద్ గడ్డపై నుండి ప్రపంచ క్రీడా వారసత్వానికి ఒక సరికొత్త అధ్యాయం జత అవుతోంది" అని అన్నారు. అహ్మదాబాద్ ను యునెస్కో ప్రపంచ వారసత్వ నగరంగా గుర్తించిందని, అలాంటి చారిత్రాత్మక భారతీయ నగరంలో ఈ ప్రతిష్టాత్మక పోటీలను నిర్వహించడం దేశం మొత్తానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. యోగాసన క్రీడ విస్తరిస్తున్న కొద్దీ.. కొత్త అవకాశాలు కూడా లభిస్తాయని, తద్వారా క్రీడాకారులు, కోచ్ లు, క్రీడా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఈవెంట్ మేనేజర్లకు మెరుగైన ఉపాధి (కెరీర్) అవకాశాలు లభిస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

పారిశ్రామిక, వాణిజ్య రంగాల వృద్ధికి డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (సరుకు రవాణా కోసం ప్రత్యేక రైల్వే మార్గం), బుల్లెట్ ట్రైన్, వడోదర-ముంబై ఎక్స్‌ప్రెస్ వే వంటి భారీ ప్రాజెక్టులు ఎంతో కీలకం. చోటా ఉదయ్ పూర్, నర్మద, భరూచ్, తాపి.. వంటి గిరిజన ప్రాంతాలలో నాలుగు వరుసల రహదారులను నిర్మించడం ద్వారా ప్రభుత్వం ప్రయాణ సమయాన్ని, సరుకు రవాణా ఖర్చులను తగ్గిస్తోంది. గిరిజన, గ్రామీణ ప్రాంతాలకు ఇటువంటి ఆధునిక రవాణా సౌకర్యాలను కల్పించడం వల్ల, అక్కడి ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు సులభంగా అందుబాటులోకి వస్తాయి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ డామన్ లో సుమారు ₹2,970 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు. అక్కడ జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ప్రధాని తన గత పర్యటనను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తాను వెలిబుచ్చిన ఆకాంక్షలు ఇప్పుడు నిజమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతం దేశంలోని వైవిధ్యాన్ని, ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. "డామన్ 'మినీ ఇండియా'కు ఒక సజీవ ఉదాహరణగా మారింది. ఇక్కడ వేర్వేరు ప్రాంతాల ప్రజలు కలిసి జీవిస్తూ, యావత్ దేశ సౌందర్యాన్ని ఒకేచోట చూపిస్తున్నారు" అని కొనియాడారు.

కేంద్రపాలిత ప్రాంతాలలో పరిపాలనా పరంగా జరుగుతున్న ప్రగతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతృప్తి వ్యక్తం చేశారు. డామన్, దయ్యూ, దాద్రా & నగర్ హవేలీలలో సమర్థవంతంగా అమలువుతున్న సుపరిపాలన నమూనాలను ఆయన అభినందించారు. అలాగే రవాణా, ఆరోగ్యం, విద్య, పర్యాటకం, పట్టణ మౌలిక సదుపాయాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. భవిష్యత్తుపై తనకున్న దూరదృష్టిని పంచుకుంటూ.. డామన్ ఎదుగుదలను సింగపూర్ ఆర్థిక ప్రగతితో పోల్చారు. 'నమో ఎయిర్ పోర్ట్', 'డామన్ గంగ వంతెన' వంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు కేవలం స్థానిక అభివృద్ధి మాత్రమే కాదని.. ఈ ప్రాంతానికి ప్రపంచవ్యాప్తంగా సరికొత్త గుర్తింపును తెచ్చిపెట్టే మైలురాళ్లని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా, భవిష్యత్ ఆకాంక్షలకు బలమైన పునాది పడుతోందని ప్రధాన మంత్రి తెలిపారు.

ఈ కేంద్రపాలిత ప్రాంతంలో విద్యా రంగంలో కీలకమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గతంలో ఇక్కడి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు, ఈ ప్రాంతం విద్యా రంగంలో స్థిరంగా, బలంగా ముందడుగు వేస్తోంది. 'సరస్వతి సైకిల్ యోజన', 'సరస్వతి విద్యా యోజన' వంటి పథకాలు ఇక్కడి ఆడపిల్లలకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయి. మరోవైపు 'ఖేలో ఇండియా' వంటి కార్యక్రమాలు క్రీడలను కేవలం మెట్రో నగరాలకే పరిమితం చేయకుండా.. పల్లెలు, పట్టణాలు, చిన్న చిన్న ప్రాంతాలకు సైతం విస్తరించాయి. దీనికి తోడు, 'బీచ్ స్పోర్ట్స్' (తీరప్రాంత క్రీడలు)కు దయ్యూ ఒక ప్రముఖ వేదికగా ఎదుగుతోంది. ఇది క్రీడా పర్యాటకానికి ఒక సరికొత్త గుర్తింపును తీసుకువస్తోంది.

# శౌర్యానికి సత్కారం...

***మన సైనికులు, కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది, పోలీసు అధికారుల అసమాన పరాక్రమం, ఎదురులేని ధైర్యం, అసాధారణ నాయకత్వం వల్లే ఉగ్రవాదులు, తిరుగుబాటుదారుల నుండి దేశానికి అంతర్గతంగానూ, బాహ్యంగానూ రక్షణ లభిస్తోంది. రాష్ట్రపతి భవన్ లో జూన్ 8, 2026న జరిగిన 'రక్షణ పురస్కార ప్రదానోత్సవం-2026' (మొదటి దశ) లో అటువంటి 51 మంది వీరులను గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. దేశం పట్ల ఆ వీరులు చూపిన సాహసానికి, విధి నిర్వహణలో వారి అంకితభావానికి, నిస్వార్థ సేవకు ఆయన గర్వపడుతున్నట్లు తెలిపారు.***

రక్షణ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఎఫ్), రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు దళాలకు చెందిన వీరులకు గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో 7 కీర్తి చక్రలు (2 మరణానంతరం), 15 వీర చక్రలు (3 మరణానంతరం), 29 శౌర్య చక్రలు (1 మరణానంతరం) ఉన్నాయి. వారి అసమాన ధైర్యసాహసాల గాథలపై ఒక చిన్న కథనం మీకోసం.




## లాన్స్ నాయక్ మీనాక్షి సుందరమ్ ఎ, కీర్తి చక్ర

రెజిమెంట్ ఆఫ్ ఆర్టిలరీకి చెందిన లాన్స్ నాయక్ మీనాక్షి సుందరం ఎ, కుల్గాంలో జరిగిన ఒక పోరులో తీవ్రంగా గాయపడినప్పటికీ, ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టారు.



## గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ (ఫ్లయింగ్ పైలట్), కీర్తి చక్ర

భారతదేశ మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' కోసం ఎంపికైన నలుగురు 'గగన్ యాత్రికులలో' (వ్యోమగాములు) ఒకరైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, దేశ ప్రగతికి తోడ్పడటంలో తనకున్న అచంచలమైన సంకల్పాన్ని, నిబద్ధతను చాటుకున్నారు. ఆయన ప్రదర్శించిన అజేయమైన ధైర్యసాహసాలకు గాను 'కీర్తి చక్ర' పురస్కారం లభించింది. గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ 'ఆక్సియమ్-4' అంతరిక్ష యాత్రకు స్టాండ్‌బై మిషన్ పైలట్ గా కూడా వ్యవహరించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ అంతరిక్ష సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఆయన, అసాధారణమైన శారీరక దృఢత్వాన్ని, మానసిక ధైర్యాన్ని, ఏకాగ్రతను కనబరిచారు. ఆక్సియమ్-4 మిషన్ సన్నాహాల సమయంలో, ఊహించని ప్రమాదాలను ఎదుర్కొనే అద్భుతమైన మనోబలాన్ని ప్రదర్శించడమే కాకుండా, అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులలో కూడా ఎంతో నిగ్రహంతో వ్యవహరించారు.

## లెఫ్టినెంట్ శశాంక్ తివారీ, కీర్తి చక్ర (మరణానంతరం)

ఆర్మీ సర్వీస్ కార్ప్స్ (సిక్కిం స్కౌట్స్)కు చెందిన లెఫ్టినెంట్ శశాంక్ తివారీ ఉత్తర సిక్కింలోని అత్యంత ఎత్తైన పర్వత ప్రాంతంలో ఒక నిఘా బృందానికి (పెట్రోలింగ్ టీమ్) నాయకత్వం వహిస్తున్నారు. ఆ సమయంలో, వారి బృందంలోని 'అగ్నివీర్' స్టీఫెన్ సుబ్బా ప్రమాదవశాత్తూ అదుపు తప్పి పక్కనే ఉధృతంగా ప్రవహిస్తున్న నదిలో పడిపోయారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా లెఫ్టినెంట్ శశాంక్ తివారీ వెంటనే నదిలోకి దూకి, సుబ్బాని సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగారు. ఆ అగ్నివీర్ ప్రాణాలు దక్కాయి కానీ, నది ప్రవాహం చాలా బలంగా ఉండటంతో తివారీ గట్టును పట్టుకోలేకపోయారు. తన తోటి సైనికుడిని రక్షించే క్రమంలో నదిలోని రాళ్లకు బలంగా తగలడంతో ఆయన తీవ్రంగా గాయపడి వీరమరణం పొందారు. విధి నిర్వహణలో ఆయన ప్రదర్శించిన అసాధారణ పరాక్రమానికి, నిస్వార్థ గుణానికి, అచంచలమైన ధైర్యసాహసాలకు గాను ఆయనకు మరణానంతరం 'కీర్తి చక్ర' పురస్కారాన్ని ప్రకటించారు.



## నాయబ్ సుబేదార్ డోలేశ్వర్ సుబ్బా, కీర్తి చక్ర

కిష్త్వార్ జిల్లాలోని కఠినమైన, నిర్మానుష్యమైన అటవీ ప్రాంతంలో జరిగిన ఒక ఆపరేషన్ లో ఆయన ఎంతో సమయస్ఫూర్తిని, సాహసాన్ని ప్రదర్శించారు. ఒంటరిగానే పోరాడి, ఒకే ఆపరేషన్ లో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు.

*గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము సాహస పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

**నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి అధ్యక్షతవహించిన ప్రధాని నరేంద్ర మోదీ**

# ప్రపంచానికి స్ఫూర్తినిస్తున్న భారతదేశ వృద్ధి పయనం

***భారతదేశ పునాదులను బలోపేతం చేయడంలోనూ, అభివృద్ధికి సంబంధించిన ప్రతి రంగంలోనూ దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అమలు చేయడంలోనూ 'నీతి ఆయోగ్' ఒక కీలకమైన సంస్థగా పని చేస్తోంది. ఈ రోజు భారతదేశం కేవలం పోటీ పడటమే కాకుండా, ప్రపంచంలోని అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే ముందుకు దూసుకెళ్లడానికి నిరంతరం శ్రమిస్తోంది. అలాగే 2047 నాటికి 'వికసిత భారత్' (అభివృద్ధి చెందిన దేశం)గా మారాలనే తన లక్ష్యం వైపు వేగంగా అడుగులు వేస్తోంది. జూన్ 11న జరిగిన నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. భారతదేశ అభివృద్ధి పయనం ప్రపంచ దేశాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉందని... ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.***

న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 28 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, పాలనాధికారులు పాల్గొన్నారు. నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి మొత్తం 28 రాష్ట్రాల ముఖ్యమంత్రులూ హాజరుకావడం ఇదే మొదటిసారి. ఈ సదస్సును ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. ప్రపంచంలోని అనేక పెద్ద ఆర్థిక వ్యవస్థలు అనిశ్చితి, ఆర్థిక సవాళ్లతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో, భారతదేశ వృద్ధి పయనం ప్రపంచానికి ఎంతో స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. స్వయంసమృద్ధి వైపు దేశం తీసుకున్న సంకల్పాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందని ఆయన ఉద్ఘాటించారు. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విధానాలను అవలంబించి, అమలు చేయడంలోని ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. 'వికసిత భారత్' అనే ఆలోచన ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామ ఉమ్మడి సంకల్పంగా మారాలని ప్రధాన మంత్రి చెప్పారు.

## ఉపాధి అవకాశాల కల్పనపై చర్చలు

పాలక మండలి సమావేశంలో ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు అందరూ కలిసి 'సమగ్ర మానవాభివృద్ధి' నమూనాపై చర్చించారు. దీనితో పాటు, దేశవ్యాప్తంగా వ్యాపార నైపుణ్యాలను, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం, స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించే మార్గాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చించారు. 2025 డిసెంబర్ 26 నుండి 28 వరకు జరిగిన '5వ జాతీయ ప్రధాన కార్యదర్శుల సదస్సు' చేసిన సిఫార్సులపై కూడా నీతి ఆయోగ్ పాలక మండలి ఈ సందర్భంగా దృష్టి సారించింది.

*నీతి ఆయోగ్ 11 వ పాలక మండలి సమావేశం పత్రికా సమావేశాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*






> సహకార సమాఖ్య స్ఫూర్తితో, భారతదేశ అభివృద్ధి పయనాన్ని మరింత వేగవంతం చేయడానికి మనమందరం కలసికట్టుగా పని చేస్తున్నాం. మన ఉమ్మడి లక్ష్యమైన 'వికసిత భారత్' సాకారమవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ప్రయత్నాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయి.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

### కీలక అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకాలు

- యువతకు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మరిన్ని అవకాశాలను సృష్టించేలా భారతదేశం ఏ దేశాలతోనైతే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందో ఆ దేశాల నుండి పెట్టుబడులను చురుగ్గా ఆకర్షించేలా రాష్ట్రాలను ప్రోత్సహించాలి.
- రాష్ట్రాలు 'వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రొడక్ట్' (ఒక జిల్లా, ఒక ఉత్పత్తి) కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలి. అలాగే రక్షణ రంగ ఉత్పాదకతలో లభించే అవకాశాలను చక్కగా ఉపయోగించుకోవాలి.
- కృత్రిమ మేధస్సును (ఏఐ) ఒక గొప్ప అవకాశంగా భావించాలి. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్లుగా ఉద్యోగులు, కార్మికులకు సరికొత్త నైపుణ్యాలను నేర్పించాలి.
- మత్తు పదార్థాల దుర్వినియోగం (డ్రగ్స్), సైబర్ మోసాల వంటి సరికొత్త సామాజిక సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ కృషి ఎంతో అవసరం.
- 'ఎల్ నినో' వల్ల తలెత్తే పరిణామాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు... నీటి సంరక్షణను, ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేయాలని రాష్ట్రాలకు ప్రధాని పిలుపునిచ్చారు.
- ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ సంక్షోభాలను తట్టుకుని నిలబడేందుకు, భారతదేశ స్థిరత్వాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలు మద్దతు తెలిపాయి.

దేశంలో దాదాపు 70 కోట్ల మంది ప్రజలు 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారేనని, ఈ యువశక్తే దేశానికి అతిపెద్ద ఆస్తి అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. దీనిని ఒక గొప్ప 'జనాభా అనుకూలత' (డెమోగ్రాఫిక్ డివిడెండ్) గా అభివర్ణించిన ఆయన.. విద్య, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపొందించే కార్యక్రమాల ద్వారా ఈ యువశక్తిని అభివృద్ధికి అనుకూలతలుగా మార్చడంపై రాష్ట్రాలు దృష్టి పెట్టాలని కోరారు. తద్వారా భవిష్యత్తులో వచ్చే అవకాశాలను, సవాళ్లను ఎదుర్కొనేందుకు యువతను సిద్ధం చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది నీతి ఆయోగ్ సమావేశం "వికసిత భారత్@2047 కోసం సమగ్ర మానవాభివృద్ధి" అనే ఇతివృత్తంతో సాగింది. ఈ సమావేశానికి 28 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, పాలనాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానిగా 12 ఏళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్నందుకు ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జరిగిన చర్చలు ఎంతో నిర్మాణాత్మకంగా సాగాయని.. రాష్ట్రాల ఆకాంక్షలు, ఆశలు, అనుభవాలు, ఉత్తమ పద్ధతులు, సవాళ్లను ఇవి ప్రతిబింబించాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

# సంక్షోభాల నుండి దేశాన్ని నడిపించిన మహనీయుడు



*గొప్ప రాజనీతిజ్ఞుడు, విద్యావేత్త, ఆర్థికవేత్త శ్రీ గుల్జారీ లాల్ నందా భారతదేశానికి రెండు వేర్వేరు సందర్భాలలో తాత్కాలిక ప్రధాన మంత్రిగా సేవలు అందించిన ఏకైక వ్యక్తి. పదవిలో ఉన్న ప్రధాన మంత్రులు అకస్మాత్తుగా కన్నుమూసినప్పుడు, దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తరుణంలో ఆయన దేశ బాధ్యతలను స్వీకరించారు. తన నిరాడంబరతకు, దేశ సేవ పట్ల ఉన్న అచంచలమైన అంకితభావానికి మారుపేరుగా నిలిచారు. భారత ప్రభుత్వం 1997 వ సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న'తో గౌరవించింది. దేశాభివృద్ధి, సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయనకు ఉన్న దూరదృష్టి నేటికీ దేశానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది.*

**జననం: 4, జూలై, 1898 | మరణం: 15, జనవరి, 1998**

విలువలతో కూడిన రాజకీయాలకు ఒక అద్భుతమైన నిదర్శనం గుల్జారీలాల్ నందా. ఆయన రెండు సందర్భాలలో తాత్కాలిక ప్రధాన మంత్రిగా దేశాన్ని నడిపించినప్పటికీ.. ఆ ఉన్నత పదవితో వచ్చే అధికారాలను కానీ, విలాసాలను కానీ ఆయన ఎన్నడూ కోరుకోలేదు. ఒక నిబద్ధత గల స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన జైలు శిక్షను కూడా అనుభవించారు. అలాగే తన జీవితాంతం కార్మికుల హక్కుల కోసం పట్టుదలతో పోరాడిన నాయకుడిగా నిలిచారు. ప్రభుత్వంలో అత్యున్నత పదవులను అధిష్టించినప్పటికీ, ఆయన ఎంతో నిరాడంబరమైన, వినమ్రతతో కూడిన జీవితాన్ని ఎంచుకున్నారు.

ఆయన ప్రజా జీవనంలో ఎంతగానో నిమగ్నమైనప్పటికీ, అధికార ప్రలోభాలకు ఎన్నడూ లొంగలేదు. అలాగే తన నిజాయితీని, ఆదర్శాలను ఎక్కడా వదులుకోలేదు. అత్యంత నిరాడంబరమైన జీవనశైలికి పేరుగాంచిన ఆయన, దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పలు ఉన్నత పదవులను నిర్వహించిన తర్వాత కూడా, తన జీవితమంతా అద్దె ఇళ్లలోనే గడిపారని చెబుతారు.

పంజాబ్ లోని సియాల్‌కోట్‌లో 1898 జూలై 4న జన్మించిన గుల్జారీలాల్ నందా లాహోర్, ఆగ్రా, అలహాబాద్ లలో విద్యాభ్యాసం చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నందుకు గాను ఆయన 1932లో జైలు శిక్ష అనుభవించారు. ఆ తర్వాత మళ్లీ 1942 నుండి 1944 వరకు జైలులో ఉన్నారు. 1937లో బాంబే లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైన ఆయన, 1937 నుండి 1939 వరకు బాంబే ప్రభుత్వంలో పార్లమెంటరీ కార్యదర్శిగా పని చేశారు. ఆ తర్వాత, బాంబే ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా (1946-1950) ఉన్నప్పుడు, రాష్ట్ర అసెంబ్లీలో 'కార్మిక వివాదాల బిల్లు'ను విజయవంతంగా ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ఆయన జాతీయ రాజకీయాల్లో చురుగ్గా మారి వివిధ పదవులను నిర్వహించారు. 1962, 1963లలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రిగా, 1963 నుండి 1966 వరకు కేంద్ర హోం మంత్రిగా పని చేశారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మరణానంతరం, మే 27, 1964న ఆయన భారత తాత్కాలిక ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 13 రోజుల పాటు సేవలు అందించారు. ఆ తర్వాత తాష్కెంట్ లో లాల్ బహదూర్ శాస్త్రి కన్నుమూసినప్పుడు, జనవరి 11, 1966న ఆయన మళ్లీ తాత్కాలిక ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మరో 13 రోజుల పాటు దేశాన్ని నడిపించారు. తన చివరి రోజుల్లో ఆయన రాజకీయాల నుండి పదవి విరమణ తీసుకుని, తన జీవితాన్ని సమాజ సంక్షేమానికి అంకితం చేశారు. గుల్జారీలాల్ నందా ఒక మంచి రచయిత. పలు పుస్తకాలను రచించి రచయితగా తన పాత్రను చక్కగా పోషించారు. దాదాపు 100 సంవత్సరాల వయస్సులో ఆయన 1998 జనవరి 15న తుది శ్వాస విడిచారు. తన అస్తికలను కురుక్షేత్రలో ఉంచాలనేది ఆయన చివరి కోరిక. ఆయన కోరిక మేరకు, మరణానంతరం ఆయన అస్తికలను గుల్జారీలాల్ నందా మెమోరియల్ లో ఉంచారు. కురుక్షేత్ర అభివృద్ధి బోర్డు పర్యవేక్షణలో ఈ 'గుల్జారీలాల్ నందా మెమోరియల్' శంకుస్థాపనను 1999 జూలై 4న అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చేశారు. ఈ కార్యక్రమంలో నాటి కేంద్ర హోం మంత్రి ఎల్.కె. అద్వానీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ మురళీ మనోహర్ జోషి కూడా పాల్గొన్నారు.



**Narendra Modi**
@narendramodi

धरती आबा भगवान बिरसा मुंडा जी के बलिदान दिवस पर उन्हें कोटि-कोटि नमन। उन्होंने जल, जंगल और जमीन की रक्षा के लिए विदेशी हुकूमत के विरुद्ध अदम्य साहस के साथ संघर्ष किया। उनका पूरा जीवन जनजातीय समाज के स्वाभिमान, संस्कृति और अधिकारों की रक्षा को समर्पित रहा। मातृभूमि के लिए सर्वस्व त्याग करने की उनकी गाथा देश की हर पीढ़ी में राष्ट्रभक्ति का संचार करती रहेगी।



**Rajnath Singh**
@rajnathsingh

डिफ़ेंस कॉरिडोर के माध्यम से उत्तर प्रदेश, भारत के रक्षा क्षेत्र को आत्मनिर्भर बना रहा है। यहाँ लखनऊ में ब्रह्मोस का भी निर्माण हो रहा है। और भी कई तरह से उत्तर प्रदेश, डिफेंस मैन्युफैक्चरिंग को मज़बूत कर रहा है।



**Amit Shah**
@AmitShah

मोदी जी के नेतृत्व में केंद्रीय कैबिनेट ने दिल्ली-NCR को प्रदूषणमुक्त बनाने की दिशा में एक ऐतिहासिक निर्णय लिया है।
पेट्रोल-डीजल चालित लगभग 2 लाख ट्रकों और 16 हजार बसों को चरणबद्ध तरीके से BS-4, इलेक्ट्रिक एवं CNG वाहनों में परिवर्तित करने की इस महत्वाकांक्षी पहल के लिए ₹9,585 करोड़ की मंजूरी दी गई है। यह निर्णय दिल्ली-NCR की वायु को स्वच्छ बनाने की दिशा में महत्त्वपूर्ण सिद्ध होगा तथा पेट्रोलियम आयात पर निर्भरता कम करके देश की अर्थव्यवस्था को गति प्रदान करेगा।



**Nitin Gadkari**
@nitin_gadkari

भारत के सबसे लंबे समय तक निर्वाचित प्रधानमंत्री के रूप में ऐतिहासिक पड़ाव पूर्ण करने पर आज केंद्रीय कैबिनेट की बैठक में आदरणीय प्रधानमंत्री श्री @narendramodi जी का सभी सदस्यों द्वारा अभिनंदन किया गया।

प्रधानमंत्री जी की देशसेवा की यह ऐतिहासिक उपलब्धि 145 करोड़ देशवासियों के उन पर विश्वास और प्रेम का प्रतीक है। राष्ट्र निर्माण के लिए उनके मार्गदर्शन में और कार्यकुशल नेतृत्व में कार्य करना निरंतर प्रेरणादायी है।



**Giriraj Singh**
@girirajsinghbjp

PLI योजना के माध्यम से भारत का वस्त्र क्षेत्र नई ऊंचाइयों की ओर अग्रसर है।
राउंड-3 के तहत 22 नई कंपनियों को मंजूरी मिलने से ₹2,339 करोड़ के निवेश, ₹15,561 करोड़ के संभावित कारोबार तथा 36,217 नए रोजगार अवसरों का मार्ग प्रशस्त होगा।
बढ़ता निवेश, सशक्त उद्योग और रोजगार सृजन के साथ आत्मनिर्भर भारत का संकल्प निरंतर मजबूत हो रहा है।



**Gajendra Singh Shekhawat**
@gssjodhpur

प्रधानमंत्री श्री @narendramodi जी के नेतृत्व में पिछले 12 वर्षों में अन्नदाता किसानों का जीवन बदला है। बीज से बाजार तक किसान खुशहाली का बदलाव देख रहे हैं।

पीएम-किसान से सीधे मदद, e-NAM से बड़े बाजार, सॉयल हेल्थ कार्ड और नई तकनीकों से खेती ज्यादा आसान और फायदेमंद बनी है। फसल बीमा और मत्स्य संपदा जैसी योजनाओं ने भी अन्नदाता को नई ताकत दी है।

# PM: Will voice aspirations of Global South at G7 summit

TIMES NEWS NETWORK

File photo



PM Modi will participate in the G7 summit in France next week

**New Delhi:** At the G7 summit next week, India will not only speak for itself, but it will also give voice to the aspirations of the Global South, said PM Narendra Modi ahead of his departure to France where he will participate in the summit and also have bilateral engagements with French President Emmanual Macron. The PM will have bilateral meetings with US President Donald Trump and Canadian PM Mark Carney, along with other G7 leaders, on the margins.

After his meeting with Macron on Sunday in Nice, Modi will travel to Slovakia for the first ever visit by an Indian PM to the country since its independence in 1993 before returning to France for the Evian G7 summit on June 16-17.

"India's presence at the G7 reflects the trust our partners place in us and our growing global profile. This is the 8th consecutive G7 Summit to which India has been invited," said the PM, who will also participate in a special meeting on West Asia hosted by France on the sidelines of the summit. Leaders of Qatar, UAE and Egypt are also expected to attend the meeting.

Modi is expected to underscore India's concerns over the consequences of the West Asia conflict, including the energy crisis, for the Global South in his engagements while stressing the significance of freedom of navigation through the Strait of Hormuz. In an interview to **TOI** ahead of G7, French ambassador Thierry Mathou had signalled France's intent to have India's participation in a "defensive" coalition that would work with Iran to secure the Strait after the end of the conflict. Mathou had said that India's presence would send a powerful signal.

Ahead of his bilateral meeting with Macron, Modi said, "Earlier this year, President Macron visited India and we elevated our relationship to a Special Global Strategic Partnership... We will review the progress made since Feb, and chart the next steps in our cooperation.

# World looking towards inclusive, human-centric technologies: PM

PRESS TRUST OF INDIA
Nice (France), June 14



Prime Minister Narendra Modi holds delegation-level talks with French President Emmanuel Macron, in Nice, France. NSA Ajit Doval is also seen. PTI

**INDIA IS NO** longer just a consumer of global solutions, but a major contributor to them, Prime Minister Narendra Modi said on Sunday while laying out New Delhi's vision for developing human-centric innovation and technologies.

The prime minister made the comments at the inauguration of the 'Bharat Innovates' event in presence of French President Emmanuel Macron.

"India has demonstrated that innovation and inclusion are not contradictory but complementary. This means that the greatness of any innovation lies not merely in its evaluation, but in its human impact," he said at the event which brought together top innovation startups from India, France and some other countries.

"Until a decade ago, the world viewed India as a nation that adopted technology. Today, India is emerging as a technology provider," Modi said.

"Moreover, the innovations India creates and the solutions it offers benefit a vast segment of humanity. This is precisely the goal of 'Bharat Innovates'," he said.

The prime minister also underlined the importance of technologies that are inclusive and human-centric.

"Today, the world is looking towards technologies that are reliable, inclusive, human-centric, and aimed at the global good. In such times, India's priority is technology for humanity, human-centric innovation," he said.

The prime minister also highlighted his government's reform initiatives in several key sectors including high-technology, nuclear energy, defence and innovation.

"This momentum of reform will not stop; it will continue. And the number of startups emerging from India will also continue to multiply manifold."

Modi also delved into the importance of critical technologies for humanity even as he touched upon the impact of conflicts and various disruptions.

"This decade is one of both disruption and development for the world. Amidst conflicts and the escalating impact of climate change, the world is undergoing a period of unprecedented upheaval," he said.

Meanwhile, Commerce and Industry Minister Piyush Goyal on Sunday sought investments from France in the manufacturing sector.

Speaking at the event, Goyal said India can offer a huge talent pool and scale for manufacturing.

"I would invite our French friends to visit India, invest in India, design in India, innovate in India and manufacture in India, both for the large domestic market and export from India to the rest of the world," he said.

## India, France to double trade in next five years

AN INNOVATION ROADMAP, a mechanism to double annual bilateral trade within next five years, and a joint artificial intelligence framework were among 13 outcomes to emerge from wide-ranging talks between Prime Minister Narendra Modi and President Emmanuel Macron on Sunday.

The two sides also firmed up a declaration for cooperation in the high-speed railway sector and a security pact to protect classified data. Additionally, they agreed to expand the footprint of UPI to the Paris airport and Nice. PTI

# 4,399 days, not a personal feat: PM

At a meeting in New Delhi, NDA clears a resolution reaffirming faith in Modi's leadership

RAJESH KUMAR THAKUR @ New Delhi



**'Nation is greater than any political party'**

The NDA resolution highlighted achievements in digital governance, including the success of UPI, women-led development, farmer welfare measures, transformation of border villages and efforts to strengthen cooperative federalism. Addressing the meeting, Modi said, "The nation is greater than any political party, and when we work with the spirit of 'Nation First' no decision is too difficult."

NARENDRA Modi on Wednesday became India's longest-serving democratically elected prime minister, completing 4,399 days in office and surpassing the record held by India's first prime minister, Jawaharlal Nehru. Marking the milestone, PM Modi said a resolution passed by NDA leaders in his honour was "not a personal achievement" but a reflection of the alliance's collective efforts. Emphasising the government's economic record, he said India had registered a growth rate of 7.7% in 2025-26 and 7.8% in the quarter ending March 31 despite a global slowdown.

Leaders of the NDA, meeting in New Delhi, passed a resolution reaffirming their faith in Modi's leadership. The resolution, moved by Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu and seconded by Nagaland CM Neiphiu Rio, received support from several leaders, including Jitan Ram Manjhi, H D Kumaraswamy, Eknath Shinde, Chirag Paswan, Jayant Chaudhary, Vishnu Deo Sai, Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh and Anupriya Patel.

On the resolution, Modi said, "I don't view it as a personal achievement, but as a testament to your generosity and our collective efforts. From every perspective, this accomplishment belongs to all of us. Therefore, I dedicate this resolution to all NDA members, including dedicated BJP karyakartas."

NDA leaders described his leadership as embodying delivery, accountability and integrity. The resolution stated that the defining feature of the past 12 years had been the seamless integration of people-centric development, participatory democracy and performance-oriented governance.

Addressing the meeting, Modi said, "The nation is greater than any political party, and when we work with the spirit of 'Nation First' no decision is too difficult." He said the government had taken bold and thoughtful decisions on issues once considered impossible but necessary for the country.

The NDA highlighted what it described as Modi's governance model, characterising it as responsive to citizens, innovative in approach and transformative in impact, reflecting the spirit of 'Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas'. Reading out the resolution, Naidu said history's most enduring leaders are those who confront the challenges of their era and convert them into opportunities for national resurgence.

The alliance said India had emerged as a preferred global destination for investment, innovation and long-term growth. It cited reforms such as the implementation of the Goods and Services Tax and the repeal of obsolete laws to reduce compliance burdens and improve ease of living and ease of doing business. "As a result, India began to dream again and dream big. The spirit of enterprise found renewed energy," the resolution stated.

Modi said while the global economy continued to face difficulties, India had maintained strong growth. He pointed to measures aimed at supporting the middle class, noting that annual income up to ₹12 lakh had been made tax-free and that the country now benefited from a simple and faceless tax system. He said the government had also expanded opportunities for children from middle-class families.

Taking a swipe at previous governments, Modi said the NDA had ushered in a new era of hope after assuming office in 2014. He criticised the Congress for creating what he described as a "cycle of despair and an inferiority complex". The PM cited the abrogation of Article 370, peace initiatives in North-east and India's response to terrorism via surgical strikes, and Operation Sindoor.

# States play vital role in taking nation's progress further: PM

Sejal Sharma



# World leaders praise Modi for completing 12 yrs as Prime Minister

HT Correspondent
letters@hindstantimes.com



Anura Kumara Dissanayake

**NEW DELHI:** Sri Lankan President Anura Kumara Dissanayake was among the first world leaders to congratulate Prime Minister Narendra Modi for becoming India's longest-serving elected premier, saying the neighbouring country benefited from his personal intervention and support in challenging times.

In a message to Modi sent on June 8, Dissanayake said the milestone in Modi's political career is a testament to the trust and confidence that the people of the world's largest democracy "have repeatedly placed in your leadership".

"Your vision of an economically dynamic India has inspired many beyond your borders, including in Sri Lanka," Dissanayake said. "We are especially grateful for India's steadfast friendship, and for your personal intervention and support during challenging times for Sri Lanka."

Over Modi's three terms in ... as vast, diverse and dynamic as India points to Modi's governance capabilities and delivery of tangible improvements in the lives of people. India has strengthened its position as one of the world's leading economies and has emerged as an increasingly influential voice in regional and global affairs," he said, adding that he looks forward to building on the unprecedented momentum in bilateral relations.

Modi received congratulations from other leaders for his advocacy for the Global South and vision of an inclusive and economically dynamic India. Papua New Guinea Prime Minister James Marape, in a video

# For Viksit Bharat, Next Decade Must Be One of Excellence, Not Just Achievement: Modi

NDA Resolution: The right leader at the right time at the right place... Modi ji is both our anchor and our innovator




Our mantra has been 'Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas aur Sabka Prayas.' Sabka Prayas is the true energy behind building a developed India Now is the time for a new kind of healthy competition among states: PM MODI

Our Political Bureau

TAKING ON CONGRESS

'Congress Growth Rate' was a reflection of the absence of effective governance, clear policy, genuine intent and decisive action: PM

పర్యావరణ సంరక్షణలో రామ్‌సర్ శతకం

# భారతదేశ 100వ రామ్‌సర్ సైట్
# జయప్రకాశ్ నారాయణ్ పక్షుల సంరక్షణ కేంద్రం

**ఉత్తరప్రదేశ్ లోని బల్లియాలో గల 'జయప్రకాశ్ నారాయణ్ పక్షుల సంరక్షణ కేంద్రం' భారతదేశపు 100వ రామ్‌సర్ సైట్‌గా గుర్తింపు పొందింది. ఎన్నో రకాల పక్షి జాతులకు నిలయమైన ఈ సంరక్షణ కేంద్రాన్ని 'సుర్హా తాల్' అని కూడా పిలుస్తారు. భారతదేశం 100 రామ్‌సర్ సైట్ల మైలురాయిని చేరుకోవడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం అంతర్జాతీయ వేదికలపై భారతదేశ నాయకత్వ పాత్రను మరింత బలోపేతం చేస్తుంది. ఈ 100 అనే సంఖ్య కేవలం ఒక అంకె మాత్రమే కాదు, పర్యావరణ సంరక్షణ, జీవవైవిధ్యం, సుస్థిర అభివృద్ధి పట్ల భారతదేశానికి ఉన్న దృఢ సంకల్పానికి ఇది ఒక నిదర్శనం...**

### రామ్‌సర్ సైట్ల చరిత్ర

- 1971లో ఇరాన్ లోని రామ్‌సర్ లో జరిగిన 'రామ్‌సర్ ఒప్పందం'పై సంతకం చేసిన దేశాలలో భారతదేశం కూడా ఒకటి. ఈ అంతర్జాతీయ ఒప్పందంపై భారతదేశం 1982 ఫిబ్రవరి 1న సంతకం చేసింది.
- రామ్‌సర్ ఒప్పందం కింద గుర్తించబడిన చిత్తడి నేలలను 'రామ్‌సర్ సైట్లు' అని పిలుస్తారు.
- భారతదేశంలో 2014 వరకు (అంటే సుమారు 31 సంవత్సరాల కాలంలో) కేవలం 26 రామ్‌సర్ సైట్లు మాత్రమే ఉండేవి. కానీ, గత 12 ఏళ్లలోనే రికార్డు స్థాయిలో 74 కొత్త సైట్లు ఈ జాబితాలో చేరాయి.
- ఇండోర్, ఉదయ్‌పూర్ నగరాలు భారతదేశపు మొట్టమొదటి 'రామ్‌సర్ చిత్తడి నేలల నగరాలు'గా గుర్తింపు పొందాయి (జనవరి 2025).

**12 ఏళ్లలో రామ్‌సర్ సైట్ల సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది.**

26
2014

100
2026

"సహజసిద్ధమైన ఆవాసాలను, చిత్తడి నేలలను పరిరక్షించడంలో భారతదేశానికి ఉన్న అచంచలమైన అంకితభావం ఈ సాధనలో ప్రతిబింబిస్తోంది. జీవవైవిధ్యాన్ని కాపాడటంలో, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో, రాబోయే తరాలకు పచ్చని భవిష్యత్తును అందించడంలో ఈ ప్రయత్నాలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయి.

*నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*




న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

**RNI NO.: DELENG/2020/78829 JULY 01-15, 2026**

RNI Registered No DELENG/2020/78829 (Publishing Date: June 15, 2026 Pages: 42)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHER:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003